పీఠిక.

మహాభారతమున ముఖ్యమై మహదానందప్రదమై వెలయు ఉద్యోగపర్వమును నాటకముగా వ్రాయవలెనను కోరిక చిరకాలము నుండి యున్నది. కొంతకాలముక్రితమే యీనాటకరచన ప్రారంభించియుఁ గొన్ని యనివార్య కారణాంతరములచే పూర్తి చేయఁజాలనైతిని. తిక్కనకవి వ్రాసిన రత్నములం బోలిన పద్యములచే భారతము ప్రకాశించుచుండ నందులోని యొకపర్వమును నాటకరూపమున వ్రాయఁ దలంచి, స్వకల్పితమగు పద్యముల వ్రాయుటకంటె నుపహాసాస్పదమని యెంచి సందర్భానుసారముగ భారతములోని పద్యముల నేఁ జొన్పి వ్రాసితిని. ఇందలి లోపములను సహృదయులు క్షమింప ప్రార్థితుఁడను.

రాజమండ్రి.
10-10-38

ఇట్లు,
గ్రంథకర్త.

పాత్రల వివరము

శ్రీకృష్ణుడు — ద్వారకానాథుడు

ధర్మరాజు భీముడు అర్జునుడు నకులుడు సహదేవుడు	పంచపాండవులు

యుయుత్సుడు

సాత్యకి

దుర్యోధనుడు

ధృతరాష్ట్రుడు

కర్ణుడు

వికర్ణుడు

భీష్ముడు

ద్రోణాచార్యులు

కృపాచార్యులు

అశ్వత్థామ

విదురుడు మున్నగువారు

స్త్రీలు.


ద్రౌపది

గాంధారి

భానుమతి

కుంతి

చెలికత్తె మున్నగువారు



ఓం

శ్రీరామ జయము

అవిఘ్నమస్తు

శ్రీకృష్ణ రాయబారము

ప్రథమాంకము

ప్రదేశము — శ్రీకృష్ణుని మందిరము

ప్రవేశము — అర్జునుఁడు

అర్జు— (ప్రవేశించి స్వగతము) ఆహా! కమంగము విచిత్రము. సకలలోకాధినాథుఁడగు శ్రీకృష్ణ మహాత్మ సహాయముఁ గోరుట కరుదెంచుటకు మున్నే కౌరవనాయకుఁడగు సుయోధనుఁ డేతెంచి కూర్చుండియున్నాఁడు. ఈతఁడు కూడ కృష్ణుని సాహాయ్యము నర్థించుటకే వచ్చినట్లు తోఁచుచున్నది. గౌరవభంగమని కాబోలు తలవంక నాసీనుఁడైనాఁడు. పోనిమ్ము నిరంతర పాండవ హితైషియగు నీరాధారమణుని పాదసన్నిధినే కూర్చుండి ధన్యుఁడనయ్యెద.

దుర్యో— ఓహో! సమయమునకే అర్జునుఁడును వచ్చినాఁడు. ఏమి చిత్రము జరుగునో చూడవలయు. వాసుదేవుఁడు సహజముగాఁ బాండవ పక్షపాతిగదా!

కృష్ణ— (లేచి అర్జునునిఁజూచి) బావా! అర్జునా! ఎంత సేపయినది? (ఇటుచూచి) ఓహో సుయోధనా! యెంతసేపైన వచ్చితివి? నిద్రాయుత్తుండనగుట మీయిరువురి రాకను గమనించనైతిని

ధృతరాష్ట్రునకు నీసోదరులకుం గుశలమే కదా! మీర లేతెంచిన కార్య మెద్ది?

దుర్యో—బావా! కాంబోపురంబున నీసహాయము నర్థింపవచ్చితిని.

అర్జు—నా రాకకుంగూడ కారణమదియే

కృష్ణ—కౌరవపాండవులకిరువురకు గూడ నాసహాయము కావలసివచ్చినదా? బాగుబాగు!

దుర్యో— వాసుదేవా,

క. మున్నె సుగానవచ్చితి
నిన్నుసుజనులైనవారు నెమ్మనిమునుమున
గిన్నందగ గ్రొందురి సం
యున్నత సౌజన్య సారయుతు సతుసీవు.

కావున కర్తవ్య ముపదేశించి సన్ననుపుము

కృష్ణ—సుయోధన

ఉ॥ నీవిటమున్న వచ్చితిది నిక్కము పార్థుడు మొదలుగాంచితిం
గావున మీకునిద్దరకుఁ గౌరవమొప్ప నొసంగుదు
ర్భావము దీనికిం దెలియదప్పకయుండగ నేర్పుచేద
న్నీవల వెట్టులట్ల తగనీవునునీతను కోరికొనంగిక

నారదనదివేలమకది సమరకోవిద బాహురోపాభిరామ మూర్తులు పది వేలమందికలరు వారలందరు యుద్ధ కోవిదులు వారుకావలయునో నిరాయుధుడనయి కేవలము ఆలోచన చెప్పుటకు నేనొక్కండ నరుదెంతును ఎవరు కావలయునో కోరుకొనుడు

దుర్యో—(స్వగతము) శ్రీకృష్ణుని సహాయ మూరియుని దూరకే పేరు వచ్చినదా? సంగ్రామము చేయనొల్లనని కృష్ణుని తోడ్పాటు నాకెందులకు? [ప్రకాశముగా] కృష్ణా! నీసైన్యమే నాకిమ్ము సేనిం

కపోయినప్పుడను బలరాముని కూడ కలిసికొందును

(నిష్క్రమించును)

కృష్ణ—అర్జునా! వెరివాఁడ వైతివేమి? భూరిపరాక్రమ సంపన్నులగు గోపాలురను విడిచి నిరాయుధుఁడనై కూర్చుండు నన్నేల కోరుకొంటివి


అర్జు—బావా! యదుకులోత్తంస! నాకు నీసహాయమున్న లక్షమంది గోపాలురున్న ఫలము

క. సారథ్యమొనరింపు మ
వారక్కృపాలీల నెల్ల భంగులనాకీ
గారవమును జిరకాలము
నారసియుం డీనితోను గుణరత్ననిధీ

కృష్ణ—అట్లె జరుగుఁగాక రణరంగమున నీకు సారథినై చిత్రవిచిత్రగతుల రథమును నడిపి జగత్ప్రఖ్యాత యశస్సు మార్జన మొనరింతును గాత! రమ్ము ధర్మజునికడకరుగుదము

[ఇరువురు నిష్క్రమింతురు]





ఓం

అవిఘ్నమస్తు

శ్రీరామాయనమః

శ్రీకృష్ణరాయభారము

ద్వితీయాంకము

ప్రథమరంగము

ప్రవేశము ఉపప్లావ్యము ప్రదేశము

ధర్మరాజాదులు శ్రీకృష్ణుడు సంజయుడు

సంజ — యుధిష్ఠిర ధరాపాల నను మీసందర్శన భాగ్యము లభించినది

గీ భాగ్యమున నిన్ను గనుగొంటి జడసివాడు
చూచి చరితార్థమయ్యె నస్మత్పుణ్య
ధనమదే మీ తండ్రి ధృతరాష్ట్రధరణినాథు
డిందు మీ కుశలము విని ప్రియమొనక మొసగ

మీయెడ నితాంతస్నేహపూర్ణ చేతస్కుండగు ధృతరాష్ట్రుండు మీ కుశలమారయ నన్నంపెను

ధర్మ — సంజయా

సీ ద్రోణుండు కృపుడును ద్రోణసుతుండును
సుఖమున్నవారె సుశ్లోకుడైన
భీష్ముండు కుశలియే పెద్దతనంబిచ్చి
గూరతని గౌరవులననుసరించి

తెలుఁగుదురె బ్రాహ్మణులకు మున్న నగ్ర
యముండు నే నేమర్థి నొసఁగినట్టి
వృత్తులు సెల్లునే యొత్తోరువాండ్రల
వలనఁబుట్టదుగదా కలహములంగు

గీ. పుట్టినప్పుడు గాండీవిభుజబలంబు
తలఁతుర భీమసేనుగదా విహార
ముగ్గడింతురె కవలుమహాగ్రిరిహల
భూములంతంత కొత్తుట పొగడబడునె?

సంజ—ధర్మరాజా నాచిన్నవమాలకింపుము

క. పొందొందగ దలఁచితి నీ
వింక శిశిరమైన విలయమహా [illegible]
[illegible] సేమంబోటు
మా దలలే [illegible]

చ॥ జగములనెల్లడన్ దురి[illegible]స తమునంబు జయింపనోపి యో
ల్పుగఁ బరమేష్ఠి నిల్పిన వెలుఁగు [illegible] సలక్షిణారికిం
దగవుఘటింప సత్పురుష ద[illegible] వెచన [illegible]వంబులెం
తగునతులైనవారు రె పదారుడి [illegible]యనుపుత్రియు [illegible]

వ. శ్రీయు పాండుకుమారులు మహా[illegible]రని ఎంతవిఖ్యాతి
యున్నదో అంత శాంతాత్ములని పేరుగలుగు అంతన్పాలుందగు
ధృతరాష్ట్రుడు నన్నుఁగొన్ని మాటలు నీతో చెప్పుమని పంపి
నాఁడు నావాక్యముల సావధానబుద్ధినాలకింపుము

చ॥ అఖి[illegible] జనక్షయంబయి జయాపజయంబులు రెండునం[illegible] మదిన్
సుఖములుగావియాపనికి జొత్తురె [illegible] యుత్తములెట్లు [illegible]

సీ॥ [illegible] లేమిటికి నీవసిన్వృద్ధజనంబు బాలుర్గా
[illegible] గురులం జంపితి యేని దయావిహీనోగ్రబుద్ధి

అదియునుగాక

ఉ॥ [illegible] భీముండు నర్జునుకున్ రణంబునం
[illegible] కోలండి యోగుల సాత్యకియుండు విరాటుడుం
[illegible] భీమ [illegible] నకులుండు నిన్ను ని
[illegible] నురల్లైనను నొప్పుగాక చివ్వకుండ.

[illegible] పాలికము నాశ్రంపుము
[illegible] లహంబు
[illegible]
[illegible] యుము హింబును
[illegible] మాను.

[illegible] సుఖంబుగ గాలము [illegible] పుట యుత్త
[illegible]

[illegible] హితము [illegible] గాని ధృత
[illegible] రక్షించిన సుయోధనుడు [illegible]
[illegible] సుయోధనుడు మన్నూ బాధింప
[illegible] నయ్యంధ రాజు వలదనివారిం
[illegible] ఎంతులు చెప్పెద విప్పమాటలు సంజయా?

సంజ॰ [illegible] సుప్రసిద్ధనొందిన నీపుమరల
[illegible] రణము రించి [illegible]
[illegible] భూమి మట ంటె భిన్నము నే
[illegible] జేయుంబూ [illegible]
[illegible]

ధర్మ—సంజయా! వేయేల? నాకన్ని విషయములను [illegible]
చనమునంగి, కంటికెప్పవలె, నా [illegible]
నడిగి యాతడు చెప్పినచో [illegible]
నీయభిప్రాయ [illegible]

కృష్ణు—సంజయా! పాండునందనులకు [illegible]
లకు లెక్కయున్నదా? [illegible]
టివా? నాడు సభాస్థలిలో [illegible]
డిపోయినపుడు ఒక్కరేని

'ఉ॥ అత్తఱిభీష్ముడు [illegible]
రెత్తక [illegible]
[illegible]
చిత్తము కాదు లోకముల [illegible]

అదియునుగాక—

మ, ధృతరాష్ట్రుడు [illegible]
మతిసూహించవ [illegible]
వృత్తవృత్తంబులుగాని [illegible]
న తగంబొందుట కార్యమీ [illegible]

నాయీమతమును వారికి చెప్పుము [illegible]
రా యుత్తమహూ [illegible]

సంజ—మంచిది యుధిష్ఠిరా! నేనుపోయివచ్చెదను

ధర్మ—సంజయా, ఇతరులతో నంతగా [illegible] దుర్యో
ధనునితో నిట్లు చెప్పుము అందరు నాకర్థమగునట్లుగా చెప్పు
ముసుమీ

సీ ఆసమయంబున నచ్చటివా [illegible]
వినునట్లుగా సుయోధనుని [illegible]

బాహుబలాఢ్యుల బలహీనులక్రియ
వెడలంగనడిచిన వెర్రితనము
నత్యంతచిరకాల మడవుల గొండల,
బాధలుపెట్టిన దుస్సదనము
సభలోనవల్లు పాంచాలరాజాత్మజ,
దలపట్టియీడ్చిన తులువతనము
గీ॥ ధర్మపుత్రుండు సైరించు దథ్యమీవు
కురుకుమారుల ననిద్రుంగి కొనకు మొగల
నామ్మునవలు నాశనమగ దిమ్మనారి
పాలువారలతో గూడి బ్రతుకుమనుము

(సంజయుడు నిష్క్రమించును)



ద్వితీయరంగము
ధృతరాష్ట్రుని సభాభవనము
ధృతరాష్ట్రుడు సంజయుడు

ధృత—సంజయా, ఆ పాండవులు సేమమేకదా
సంజ—రాజేంద్రా, వారందరుకుశలముగనే యున్నవారు సకలలో
కాధిప ఘనుడగు శ్రీకృష్ణుడుగూడ వారితోడనే యున్నాడు
అతడు నీతో తనమాటలుగా నిట్లుచెప్పుమనినాడాకర్ణింపుము
ఉ॥ సూనృతమాడి బన్నములు సూడకలోన నడంచిపట్టి కో
పానలమొందియున్న సవిషాటవివైచరించుతీవ్రదా
వానలుడోరి కాత్రిపదయుంబు నయింగవియించి విల్పినం
గానియుధిష్ఠిరుడు నంకుగాగొన రాధృతరాష్ట్రనందనుల్.

మ. గదసారించుచు నంత్యకాల విచలత్కాలాకృతిన్ భీముఁడు
న్మద మాతంగ చయంబునుగ్గుగ లసన్నానారథ వ్రాతముల్
చదియన్ భూరిహయ వ్రజంబుపొడిగా సంరంభతుంగాంగుఁడై
కదియంజూచి బలే సుయోధనుఁడు భాగంబిచ్చు రాజ్యంబునన్

సీ. గాండీవిగుణరవం బొఁడొండ చెలఁగఁగ
శరపరంపరరాక సంబుగప్ప
ప్రతివిశిఖములు ఖండితములై రాలంగ
నెదిరిసైన్యంబుల మదగజాది
చతురంగములును సర్జరితంబులై యావ
యావ భేదమెఱుఁగని యట్లుగాఁగ
దునిసిన నెత్తురు నెసడును నెమ్ములు
నెరఁడియు గండలు నెనసిసమర

గీ. తలము ఘోరంబుగాఁక పిధ్వజముదవళ
హరులు శోభిల్లనొగలుపై హరియెలర్ప
దేవదత్తంబు మ్రోయఁదో తెంచునట్టి
రథముగని కానికానఁడు రాజరాజు.

ధృత—నిక్కము శ్రీకృష్ణునిపలుకులు యథార్థములు. ఎన్ని చెప్పినను, ఎంత గాబోధించినను సుయోధనుఁడు తన మూర్ఖత్వముఁబట్టు వినఁడుగదా! పాండునందనులలో ఒక్క భీముని గూర్చితలచు కొన్నచో హృదయాంబరము భయమే ఘూన్యతమై పోవును.

ఉ. భీముఁడలంచినన్ మనము భీతిలుఁగలంగుచు నుండునాకు రే
యేమియు నిద్రరాదని నేడ్తెరయూర్కొనఁ జాలునట్టివాఁ
డీమొనలేఁ డతండలుక నెత్తిన యాగదకాలదండము
ద్దామవిలాసుఁడై కురుకదంబముల్ విహరింపకుండునే.

మరియును

ఆ॥ సత్యశౌచ ధర్మశాలి దయాపరుం
డట్టి ధర్మపుత్రు నాక్రమింప
మనమునందలంచు టెల్ల మిన్నతటు
దగ్రవృత్తి నరుకం దలంచినట్లు॥

అయ్యను కుమారునితో మఱియొకమారు చెప్పదంగాక! ఓరీ యెవం
డురా అక్కడ?

సేవ—(ప్రవేశించి) మహారాజా! జయము! జయము!

ధృత—సుయోధను నొకసారి పిలువుము.

సేవ—చిత్తము దేవా! [నిష్క్రమించును]

సుయో—(ప్రవేశించి) తండ్రీ! నన్నేల పిలువబంపితిరి?

ధృత—నాయనా! పాండుపుత్రులు రణసన్నద్ధులైయున్న వారలని
మాని బహుబలశాలురని సందియమ్ము. వారికి పరమాత్ముండు
శ్రీకృష్ణుండు ప్రాపైయున్నవాండు. వారితో వైరము వలదు
నాయనా నా పలుకు లాలకింపుము. వృథాయాస మేలనోయి
తండ్రీ! ఇంతకును వారు కోరిన అయిదూళ్ళైన యిచ్చినంజాలు
గదా! రణమునకే సిద్ధపడుచో జయాపజయంబుల విషయ
మెట్లున్నను, రక్తపాతమున కవకాశ మొదవుంగదా!

దుర్యో—తండ్రీ! పాండునందనులు సాహసపరాక్రమసంపన్నులా? మే మే
మంత యశక్తులమా? శ్రీకృష్ణుండు వారియండ నుండనిండు
మన సైన్యములతో మాత్రము మహాయోధులు లేరా?

చ॥ అడవులంగొండలంబడి మహావదరూపతి చన్నవారిని
న్నెన్నుగొనవచ్చి కృష్ణుండొకప్రోవుగం గూటువమాటకూర్చినం

బోదుతురె పాండునందనులు భూవర యేటికి నింత భీతి మా
కడిమియులావు నీవసదుగాఁగణుతింతువు గెల్తుమెమ్మెయిన్

గీ॥ పరశురాముని గెల్చిన బల్లిదుండు
భీష్ముఁడవనీశ నీకుని పేరువినిన
బారుచుండఁట మెరుఁగవే పాండుపుత్రు
లనఁగ నెంతటి వారితండలిగనేసి?

మహాయోధులగు కృపాచార్య ద్రోణాచార్యులు లేరా? అస్త్రకళాని
పుణ్యైశ్వర్య ధురంధరుండగు నశ్వత్థామ లేఁడా? సహజకుండలవి
భాసితుఁడు సముద్ఘ బాహుబలుఁడునగు కర్ణుఁడు లేఁడా? ఏకా
దశాధిపతులు నా పక్షమున రణమొనర్ప సంసిద్ధులైయున్నారు
అన్నిటికన్న నుఱుకు త్యాగులు చిరకాలమును దీక్షితు
నిపైనాకుఁగలకగ గదా రణంబునఁగాని తీఱదు

మ॥ గదనాతోసరి మాఁనులోకమునఁ గానంజాలం డెవ్వఁడు
న్నదుఁడా భీముఁడు నన్ను నింగొడరిన న్వజ్రప్రహారంబు బె
ట్టిద మైతాఁకినఁ గూలుపర్వతము మూర్ఛంగుంభినింగూల వే
సెద నాకోర్కెగదాగదారణము వచ్చుంబెద్దకాలంబులన్.

అర్జునుఁడున్నాఁడందువా?

గీ॥ కర్ణుపడసిన యాశక్తిఁ గలుగఁ జోర
బ్రదుకవచ్చునె నరునకు నదియుఁ గాక
యాతని భీష్మాదిరథికుల యతులితప్ర
మేయదివ్య బాణంబులు మ్రింగిపోవె

శానసంశయింపకుము నేనలఁచిన ట్లి జంగ్ వలె నన్యధాజరుగరాదు
ధృత—నాయనా నరోత్తమ! నా మాటవినుము

చ॥ వెఱకుమి నాయనల ను పెద్దల కెవ్వరికియ్య కొంగగా
దను చితవృత్తిగా నుఁడా గనాప్తుంబు బంధుమిత్రులన్

గొనకొని పోరికిం జొరర కుంఠిత తేజుఁడు ధర్మపుత్రుఁడా

తనిఁదగఁ గూడియున్కి బ్రమదంబగుఁ గౌరవజాతి కెంతయున్।

క. పరిజనులకు నీకుమని

ధరలోన సగంబుపాలుఁ దక్కటసగముం

గరము హితంబుగఁ బాండవ

వరుఁడగు ధర్మజునకిచ్చి బ్రదుకుము నెమ్మిన్।

దుర్యో—తండ్రీ! యెంత మాటాడితివి?

శా॥ రాధేయుండును, దుస్ససేనుఁడును ఘోరంబ్రాపుగాఁ బాండవ

క్రోధజ్వాలలనార్తు నోఁడౌరఁడు నాకుండోడె నీవింకవన్

బాధంబెట్టను వాడినూది మొనమోవంజాలు నంతైననే

నీధాత్రి తలమీన వారలకు నాకేవింత సేగింబడన్।

ధృత—సుయోధన! సకలరాజ ధర్మములను యెరింగిన నీవిట్లనఁజెల్లు

నా? నీకిప్పుడ నావాక్యములు రుచింపవు

చ॥ ఉభయబలంబులం బొరఁడ నుగ్రతభీముఁడు నిస్పృగ్ధదన్

రథసమెలప్పఁ గుంభములు వయ్యఁగ వ్రేసిన నెత్తురోల్కఁగా

న్విభములబింతుగావి సెలయేరుతోఁడినగంబులట్లు సం

క్షుభితములై పయిం బరవఁజూచిఁ దలంచదు నాదువాక్యముల్

దుర్యో—తండ్రీ నాకింకేమియుఁ జెప్పవలదు. నావరాక్రమము మాట

జెప్పుకొనరాదు గాని—


శా॥ గాంగేయాదులు నీకడన్ నిలిచి వేడ్కం జూడఁగా సర్వసే

నాంగాంగంబులమీఁద గాలిఁ జను జిట్టాడం నీకేమ నీఁ

కంగాంతేయులఁదాఁకితత్తనువు లుగ్రస్ఫార బాణాలి గూ

లంగోదండ విలాసకుల్ మెరయలీలం బోరఁ గ్రీడించెదన్॥

(నిష్క్రమించును.)



ఓం

అవిఘ్నమస్తు

శ్రీకృష్ణరాయభారము

తృతీయాంకము

ప్రథమరంగము

ప్రవేశము — ధర్మజ భీమార్జున నకుల సహదేవులు, ద్రౌపది

శ్రీకృష్ణుఁడు,

కృ — ధర్మజా,

గీ॥ ఈవుకోరినరీతిగా నేను కౌరవు
రమ్మ్రహ నేగి సంధి కార్యమ్మునయి
విఫలయత్నంబు చేయఁగా వేయునేల
తెంపు యింక నిశ్చయమాయెఁ దెల్లముగను

ధర్మ — యదుకులాగ్రణీ, మీరందరు నట్టిరమున నాలకించితిరి గాదే నేనానాఁడ యిదూల్చిచ్చినఁజాలునవిఖులుకట బావా, అశాంతికి — రక్తపాతమునకు నాస్పదమైన సంగ్రామమునకు నామనస్సొప్పకున్నది అయినను.

శా॥ ఆదుర్యోధనుఁడంతమాత్రమును జేయంజాలఁడో కాని పెం
పేర్వఁ గూర్చిరత కౌర్వరామునిరి నాకేలందు నేగ్రీనవా
పోదైన్యంబులు వచ్చునాయరయ నిచ్చట్టాలపంగావునీసర్
మోదంబందుటగల్గుఁ గౌరవులు నేమూంబొంది శ్రీనొందిసర్

చ॥ మనస్మున, బఱపాలగతి మాదెసమానుము ధర్మనీతి వ
ర్తనముల రెండువక్కలహితంబును బెంపునుగల్గునట్టి చో
ప్పున విదురాదిసజ్జనుల బుద్ధికి రానుచితంబు లోడిమ
ల్పునఁబరునందనంబునను భూపతిఁ తెల్పి నెరుంగనాడుమీ

అద్దియునుగాక వాసుదేవా, నామ్మదికొక సంశయముకల్గుచున్నది దుర్యోధనుఁడు కుటిలుఁడు-వానికిం జెప్ప అంగరాజాదుల బుద్ధికూడ వక్రగతింబోవుచున్నది గాని అన్యమార్గమునఁజనదు వారలు నీకేదైన కీడాపట్లఁ జేయుదురేమోయని చిత్తము సందేహాయత్తమగుచున్నది

గీ॥ కుటిలమతులవినీతులు క్రూరకర్మ
లట్టినీచుల కడకు నిన్నంపఁజాల
నీవు సంకటపడియెదు దేవకదగి
వైనసేనొల్లనొంటి యఁందరుగుటుకుకు

కృష్ణు—ధర్మజా! వారు కౌరవు లపాయము చేయఁజాలఁదురా?

గీ॥ అతిసంశయమును నీవు మవనినాథ
యతనికేనెట్లు బోధింతు నని చు న-శ
యమ్ముఁనొందుద గానినే నల్గిన యెడ
యొక్కఁడైవను నిలుచువా? నికృముగను?

కాన సంశయ నివృత్తినొంది నిశ్చింతుఁడవు గమ్ము. ధర్మరాజా! వారి కేం! నొగ్గొవరించినను దోసముండను. ఆ దుర్మదాంధులగు కౌరవుల దుర్నయముచిట్టెవరి వర్ణింపనగునా?

మ॥ గురుభీష్మాదులు చూచుచుండ సభ మీకుం గీడు నాఁ డట్లు ము
ష్కరులై చేసిరి యంత సేసియును బశ్చాత్తాపముం బొందరో
పరివారెన్నఁడు నట్టిచోట గృపయున్ బంధుత్వమున్ దక్కమె
వ్వరు కోపింపరె యీదురాత్మకుల గర్వక్రూరకార్యముల్ సూచిన.

ఏ నేగి నాయోపినకొలంది ప్రయత్నించి సంధి గావింపఁజూచెద లేదే,
రణంబున మనకు విజయంబు గలుగు సాధనములరసి వచ్చెద
మీరు సైన్యంబుల నాయత్తపరచి యుంచుఁడు

భీమ— బావా! దామోదరా! సమరంబునకు సంసిద్ధులకమ్మని మమ్ము
నధిక్షేపింపవలదు.

క॥ సమరంబు గలుగునని
మము వెఱపింపవలదు మాధవ! నీవా
కుమతియగు ధార్తరాష్ట్రుఁడు
శమించు కార్యంబునడపు సౌజన్యమునన్॥

శా॥ పాపాత్ముండు మదాంధుఁడా తులువ నీకం బెల్లసుం జేయఁగా
నోపం డడ్డము సెప్పరెవ్వరును మానోద్రేకమున్ గర్వమున్
కోపంబున్ వసుధివ్వ నా ప్రజతుడంగుందించుటం బోలువ
ల్లై పోనిత్తురుగాన నిన్నతఁడు జాలింబెట్టెడిం జూడుమీ॥

మరియును

ఉ॥ పాండవకౌరవుల్ గలసి పాలును నీరును బోలె నెమ్మిమై
నుండఁగ దుష్టచేష్టల సుయోధనుఁ డింతలు సేసె నాతఁడే
కర్తండ కలతయంబునకు కారణమండ్రిది తప్పదైన నీ
వొండన నేల యీబిరుదు నోపినయంతయుఁ దీర్పనేర్పునన్॥

దుర్యోధనునితో నావలుగా నిట్లు చెప్పుము—

గీ॥ అన్నదమ్ములమైయుండి యకటమనల
నొరులు తలమెత్తి చూడ నొండొరులతోడఁ

బెసఁగ నేఁటికి నీసేల పెద్దవారి
బుద్ధివిని వంచికుడుచుట పోలదొక్కొ॥

కృష్ణ — బావా! భీమసేన! కరమాశ్చర్యము. కొండముసింగము నేఁడు మేకపిల్ల యయినదా?

ద్రౌపది — దుశ్శాసనుఁడు నన్ను నిండుకొలువులో పరాభవించినపుడే మాటాడక శిరమువంచి కూర్చుండినపుడే శౌర్యము నన్నగిలిన దని తెల్లమైనది ఇంక నెక్కడి కోపము? ఎక్కడి సాహసము?

కృష్ణ — భీమసేన!

ఉ॥ యుద్ధమువీఁడి వేడ్కయు మహోగ్రవిరోధుల నల్కఁజేయు ద
ర్పోద్ధతియున్ సుయోధనుని యున్నతి సైఁపని యేపు రాజ్యసం
సిద్ధిని జాగ్రదున్మనకుఁ జేయు తలంపును గల్గు నీవనం
బద్ధములైన వాక్యములు వల్కుట యొక్కొ నె కీచకాంతకా!

ఈపిరికితనము నెవరు నీకు పోసిరి?

భీమ —

ఉ॥ బంటుతనంబు మాటలకుఁ బాటిదె పాండునృపాలు పాల్పగి
కొంటియుబాలు నన్నృపకుంజరు పల్కుల కడ్డమాడరా
కుంటయొకింగవే ముసు సుయోధనుచందముఁ జూపియప్పుడే
పంటి యుపేంద్ర నన్నని రణాగ్రమునన్ నినుమూదలించెదన్

త్రిలోకంబులు నేకమైవచ్చిన దానియుక్త మత్సరోద్ధతిఁ జవిగొనుగాక.

కృష్ణ — నవ్వుటకన్న మాటను, గోవమేల బావా! (ఈతనికింకను రణోత్సాహము కల్గింపవలయును) పవనతనయ!

ఉ॥ ప్రార్థుఁడు పోరఁ జేయఁగడ వందనకున్ ననుఁగోరి యొంటయున్
బ్రార్థనసేసె దానికనురాగము వొందితి నేను గాన యు
ద్ధార్థులమైన మాకు నిను నాసరుదండగదే యశంబునా
సార్థములౌ విరోధివిజయంబునఁ దక్కఁగనొంటగల్గునే

భీమ—అటులనా కృష్ణా!

శా. ఏమీ పార్థుఁడు నీవునండి యుగ్రత్వైణావచ్చు కౌంతవ్యసం
గ్రామక్షోభము బాహుదర్పమున, దీర్పం బెద్దమిద్దెక్క మి
మ్మెల్లన్ వెరఁగంది చూచెదముగా కీనారవంబోయి రా
భీమిండి త్రటి రిత్తమాటలను గోపింపంగ నా పెంపరన్.

అదియునుగాక వాస్తవమాలోచింపుము—

ఉ॥ కయ్యముగల్గినట్లయిన గంనగద ప్రకరంబు కుంభమున్
వ్రయ్యఁ దురంగదంత్తులు ధరంబడ దేఁగముల్ బడల్పడన్
డయ్యమి కేవు వెక్కసమదర్పగద పందువుసేయుఁగోరునా
దయ్యమునెత్తి కోలు దుడిఁదాఁకుటకాదె భుజంగభజనా!

కృష్ణ—కోపింపకుము బావా! ఎకసక్కెముల కాగ్రహానల భస్మీభూతుఁ
డవు కానగునా?

అనుబంధము 1

అర్జునా! సంధివిషయమై నీయభిప్రాయము నెఱింగింపుము

అర్జు—నాయభిప్రాయమేమున్నది నీకేయంతయుఁ దెలియుగదా! బా
వా! వారొనర్చిన యపకారములన్నియు నీకుఁగూడ తెలియు
నుగదా!

మ, హితమిబ్భంగిది మాకుధర్మము తెఱంగిట్లుండు నంచేనునీ
మతిబోధింప వలంతినే హితము ధర్మంబు స్వీచారించిమా
చితగుంబొమ్మనియేది వంచితది నిశ్చింతంబునం జేసియు
న్నతిఁ బొందంగలవారమైయుని! కృష్ణా! నేఁడుగావచ్చనే.

కృష్ణ—అర్జున! నీవాడినది నిక్కము

ఉ। కావునసంధికింబుడుపు కాత మొనర్చెద నోపినంతయున్
దైవముచేత యెట్లగునొ దానినెఱుంగ నురూఢనుండు నం

భావనసేసి పాలొసఁగు పాడియకల్గిన బాల్యమాదిగా
నేఁథినైనసుంజెఱుచ నింతలు పాపములాచరించునే,

మాద్రీనందన! నకుల! నీయభిప్రాయముకూడ తెలుపుము

నకు—యదుకులదీప!

కం. కడవఁగ నొకళ్ళు వసరము
లడిచిన నొక్కళులఁ బెయ్యినదువవలయు నే
చెడు తెరువా కౌరవ్యుల
కడనిలుచుంగాక మనకు గార్యంబేలా?

కృష్ణ—సహదేవా నీవుకూడ!

సహ—బావా నీవెఱిఁగాని—

ఉ॥ రక్కసమాటలాడెదరు రాజును దమ్ములువానిలోననీ
వొక్కటియైనఁ గాగ... కొనచూడుట యాతకు బెమే
లక్కడియిట్లు వేఁడికొనసైనను బోయెదవో సుయోధనుం
డెక్కడ భూమిలోన సమిచ్చుటయెక్కడ దానవంతకా.

కృష్ణ—ద్రుపదనందనీ! నీయుద్దేశముకూడ తెలుపుమమ్మా!

ద్రౌప—అన్నా! వాసుదేవా

ఉ॥ ఓట యొకింతయేనియు సుయోధను చిత్తమునందు లేదు నీ
మాటలఁబోవు దురభిమానమయొక్కఁడు పూనఁగాక యు
చ్చోటన సంగరంబులగు ...ర్వులుపుట్టినసైనఁ బాండవుల్
వోదునిచ్చగింతురో పోదురో కానలనుండ నచ్యుతా॥

మఱియును

ఉ॥ ఏనిటులంటి నావలవదింకను నీవును రాజుదమ్ములుం
గా నుచితంబుసూచి మనకార్యము మీసుజనత్వముంచెదం
గా నొకభంగిసేయక సగంగురువర్గముతోడి సంధి మీ
రైన తెలుంగునన్ వలచినట్టునచేయుఁడు నేర్పునేర్పడన్॥

కౌరవులు నాకొనర్చిన పరాభవముందలంచుకొనిన హృదయము దహింపఁబడుచున్నది.

ఉ॥ నీవు సుభద్రకంటెఁ గడునెయ్యము గారవముందలిర్ప సం
భావనసేయు, దిట్టినను బంకజనాభ యొకండు రాజసూ
యావభృథంబునందుకు నమ్మై వినుపొందినవేళవట్టి యీ
యేవ్వరుఁ జూడఁగానభకునీడ్చెఁ గులాంగన నిట్లొనర్తురే॥

శ్రీకృ—అమ్మా వారికదీ! ఊరడిల్లుము.

ఉ॥ మృచ్చిరనేలయేఁగలుగ మద్దియనాకువ్రకోదరుండు వి
వ్వచ్చుఁడు దోడుగాఁగ జనవంద్యుఁడు ధర్మసుతుండువంటి నీ
మెచ్చుగ శత్రువంశయము మే కొనిచేసెదఁగాక వేరుకం
డచ్చు పడంగ నేర్చునె దురాత్ములు కౌరవులుర్వియిత్తురే॥

అమ్మాయీ! పోయివత్తును.

(నిష్క్రమించును)

తెరపడును



ద్వితీయరంగము

హస్తినాపురి దేశము సభాభవనము

(ప్రవేశము ధృతరాష్ట్ర దుర్యోధన, కర్ణాశ్వత్థామ కృపాలుడు శ్రీకృష్ణుడు.

శ్రీకృ—ధృతరాష్ట్ర నృపాలా,

క. క్షీరోదకగతి; పాండవ
కౌరవులొడ, నూశినుదికి కార్యాంబగనీ

వారసి నడుపుము వారన
పోరనఁ గురుముఖ్య నీకు వేఱంగలదే?

శా. ఈవంశంబున కెల్ల నీవకుదుటిం దెవ్వారిచందంబు లె
ట్లయిన వర్తిల్లిన నీడు మేలుదుది నీయందొందెందుంగాన న
ద్భావంబారసి లోని పొత్తు వెలివృత్తంబున్ జనస్తుత్యముల్
గావింపందగు నీక యెవ్విధమునం గౌరవ్యవంశాగ్రణీ.

కావున

ఉ॥ కౌరవపాండవుల్ తెలఁగు గైకొని కాంతలఁ బొందియున్కి మే
లారయ నీకుఁ గులపుంతకునీ నృపకోటి సర్వికిం
బోరితమైన నింతకును బుట్టుమహాపదగావునన్ ధరి
త్రీరమణాగ్ర గణ్య గణియించి యవశ్యముఁ బొందొనర్పవే.

అదియునుంగాక బలాబలంబులు మాట =

ఉ॥ అందు వృకోదరాత్మజుల నాహవరంగమునందు మీఱువా
రెందఱొ యెన్నమాయిచట నీగురుభీష్ములఁ గ్రోణి సేయువా
రెందరొ వారు వీరునని నీల్గుటకంటె భవద్బలంబులై
యందరుగూడు టొప్పదె జనాధిపశాంతియొనర్పు మెప్పుయిన్

దుర్యోధనా! కర్ణుఁడు, ద్రోణాచార్య కృపాచార్యాశ్వత్థాములు, భీష్ముఁడు మహాయోధులు విక్రమసంపన్నులు. పాండవులుకూడ బాహుగర్వదుర్వారులు ఇరుపక్షములవారును కయ్యమునకు బూనుకొని జనక్షయమునకుఁ గారణభూతులు కానేల?

మహారాజా, నీకుఁ గాదా. సకలధర్మవిశారదులగు భీష్మద్రోణ కృపాదులతో నాలోచించియే న్యాయము సెప్పుము.

ఆ. పాండవులకుఁ దగినపాలు మేదినిఁ బంచి
యిచ్చుటకంటె కార్యమెద్ది గలదు?

ధర్మమెద్దియనము చిరంబగు విధమెద్ది
శక్యమెద్ది చెపుడ వాక్యవిదులు?

శకుని—

ఆ. వారి తండ్రిపాలు వారికి నిచ్చిన
పాలు నీవుం బుత్రపౌత్రచయము
ననుభవించి సుఖులరై యుండుం డిది బంధు
మిత్రసుజనకోటి మెచ్చు తెఱంగు

ధృత—కృష్ణా! ఇంతటనున్న భీష్మద్రోణాదులు నన్ను బోధనము చేసిరి. నేమును బాలవగతుం జెప్పితిని కాని నేమిలాభము?

గీ॥ మీరు చెప్పినబుద్ధులు గౌరవముతోం
జేయంగాంచిన పుణ్యంబు నీ యునట్లు
నా ముఖంబున గార్యంబు నడవదేమి
యీయువాండ నొండెప్పుడుం జెప్పవేదు.

సీ। మందబుద్ధి వాండు మదముండీవు బో
ధానిచుట్టమవు మహాత్మ బావుం
డవు దయార్ద్ర చిత్తుండవు నీవిం దేర్పవే
యనునయించి యెటులైనం గృష్ణ!

శ్రీకృ—దుర్యోధన! నేను నీకుం జెప్పవలసిన వాండగానప్పటికిని యిరుపక్షములవారికిని సఖ్యత యొనంగూర్చుటయే నా రాకలోని ముఖ్యోద్దేశముగాన చెప్పుచున్నాను భీష్మద్రోణులు, నీజనకుండు, ఎల్లరును గూడ పాండిత్య శౌర్యనిత్యులగు పాండుసూనులు న్న, శౌర్యధనుండవగు నీవును గూడ కలిసిమెలసి యుండుటకే సంతోషాలునై యున్నారు. శకుని కర్ణ దుశ్శాసనులంత్రితము కార్యతంత్రమగునా!

శా॥ లోకంబుట్టిన భీమపార్థుల మహాదోర్దర్పముల్ లాతుఁడై
లోదంచుంబెరవారి దుర్బలులనెందుఁ బచ్చిదైన్యంబునం
గూడంబెట్టెదు నీవపాండుసుతులంగుందింపఁగా సత్యముల
బాడిందప్ప రోకవ్వదుంగినియు రాబాధుత్వమే వొల్లవో॥

అదియునుగాక సుయోధన! బాగుగా నాలోచింపుము—

గీ॥ వీరశూరు పాండవేయులఁబో రమా
ర్కొవ సురాసురులకుఁ గొలఁదిగాదు
గాన వారితోడి కయ్యంబునకు నిర్ణ
యించవలదు సంధి నెంపుఁజేయు॥

ఈరాజులందరిని వాయుతనయుఁ డొక్కత్రుటిలో నంతమొందింపఁ
గలఁడు కావున వారితో సఖ్యపడుట శ్రేయస్కరము. మీ
బలములందు సవ్యసాచిని సంగ్రామమున నెదిరించువాఁ డొక్క
డైనఁగలఁడా? కావున సుయోధన!

ఉ॥ రాజ్యము భారమెల్ల ధృతరాష్ట్రునియందె వెలుఁగుచుండఁ ద
త్పూజ్య కుమారపట్టముఁ బొల్చి చరింపఁగ నీవు పాండవుల్
సజ్యత దండ్రిచిత్తము కనిన్నతిఁ బొంపఁగ గొల్చియుండ్రి సా
మ్రాజ్యముగాఁదలంతువను రక్తమతిందమురా ధరాధిపా॥

తుదిమాట నాలకింపుము.

క॥ కౌరవనాయక పాండుకు
మారులు నీతోడిపొత్తు మనిమెతమనఁగా
శ్రీరామా కాలోడ్డున
వారివిధమకాదె నీవు వలదనుటెల్లన్॥

పోనీ, నామాట రుచింపకున్న భీష్మునడిగి చూడుము.

భీష్మ— సుయోధన నీజనకుని కోర్కె చెల్లింపి, యుద్ధము మానుట మే
మెల్లభంగుల శ్రేయస్కరముగఁ గన్పట్టుచున్నది శ్రీహరి చెప్పిన

చొక్కునఁ జేయుము నీకు మేలొదవును.

ద్రోణా—సుయోధన,

ఉ॥ వెన్నుఁడు ప్రీతిఁ జెప్పిన సవిస్తర వాక్యచయంబు ద్రోవఁబో
కన్నకుమార యల్లయిన నాయువు శ్రీయును నీకుఁ గల్గురా
కన్నులు నల్లగా నకట గన్గొనుచుండుమె యన్నట్లుగా
నున్నను నీవనేర్తువిను నొందన కేరము నింక నొల్వనన్

ధృత—నాయనా, పితామహుఁడును, నాచార్యుఁడును ఏమనుచున్నారో వింటివిగదా; కావున సర్వలోకాధీశుండును, అవతారపురుషుండును, నిఖిలనిగమాంతవేదవిదుండును నగు శ్రీకృష్ణుఁడు చెప్పినట్లు చేయుము.

సీ॥ ధర్మపుత్రుని పదద్వయమున కతిభక్తి
నెఱఁగిన నతఁడు నిన్నెత్తి గ్రుచ్చి
యిరుగేల పెద్దయుఁ దడవుగాఁ గౌఁగిలిం
పఁగ భీముఁడును నీవు పరమహర్ష
మున బాహుతరవత్తములు సంగతములుగాఁ
బరిరంభణంబొనర్పంగ నరుఁడు,
గవలును మ్రొక్కినఁ గరమర్థి దిగిచి నీ
వాలింగనంబు సేయంగ నిట్లు

గీ॥ వారు వీరును దగ బాంధవమునఁ బదలి
యింపుఁ దపుక్రొత్త తామరతంపరైనఁ
జెలులుఁ జుట్టలు గలిసి పేరులమిఁ బొంది
యుల్లసిల్లంగఁ గులమెంతయొప్పునో గా

దుర్యో—బావా! నీవును నాయందే దోసమారోపించితివా!

మ. అరయం దొప్పక యింతనాతలన వేదాధర్మపుత్రుండు బా
దరి పెంటుదమకించి సౌబలుని చేతన్ భూమిగోల్పోయెనూ

ష్కృతుఁడై వెండియనొడ్డఁగానతఁడు నక్షత్రపాశమైగెల్చెనే
తెరువైనందన యిచ్చలోఁబడియె నిఃశ్శంకగాఁ దాఁజూటమే.

అటులయ్యుంగాక పాండవులేమితక్కువ చేసిరి? మత్స్యపాంచాల పాండ్యచేర దేశాధినాథులఁ దమవెంటనిడుకొని మూర్త కయ్యమునకుఁ గదలగిరి కాని నేనేమిచేసితిని? నాకిశ్చయాభిప్రాయముంబిది

ఉ। ఏమనువాఁడు బందిగొని యేలుటఁగల్గదు పల్కకుండుమిం
కేమియువాడినూది మొనయుంపక మోపినయంత రాత్రిమున్
భూమియొసర్చి పాండునృపపుత్రులకిత్తునె యెవ్వరైనసం
గ్రామమునన్ జయంబుగొని రాజ్యముసేయుటనిశ్చయించితిన్

శ్రీకృ—సుయోధన, ఎంతజెప్పినను వినకుంటివి. ఈఅంగరాజాదుల యండజూచుకొనియిట్లనుచుంటివి

కర్ణ—సంధివిషయమై వచ్చినవాఁడ వకార్యభాగమునే నిర్వర్తింప వలయుంగాని పరుల దూషించెద వేల?

భీష్మ—ఏమీ కర్ణా! శ్రీకృష్ణుఁడన్న యీమాత్రపుమాటలకే అలుక వహింపనగునా? ఆతఁడు చెప్పినది సంపూర్ణముగఁ జెప్పనిమ్ము మధ్యనంత రాయము కల్గింతువేల?

కర్ణ—ఏమీ? మనప్రభుకౌరవుఁడు తూలనాడుచుండ వినియూరకుండుటేటి మగతనము? ఎట్టివిజ్ఞానము?

గీ। మనల నతిప్రేమజూచెడి ఘనుఁడొకండు
వివిధదుర్భాషలాడఁగా వెడగులవలె
పల్కకుండుటలెగునొకో? పాపసాపో
అట్టిపెన్నఁడు సహియింపఁడంగరాజు,

అశ్వ—సూతపుత్ర! అపవిత్రచరిత! పితామహునకే నీత్యుపదేశము చేయఁజాలినవాఁడవైతివా? ఛీ ఛీ!

కర్ణ—ఆచార్యపుత్రా! అనవసరముగా, నధికముగా ప్రసంగించి నాకో పాగ్నిని బ్రజ్వలింపఁజేయకుము (కత్తిఝళిపించుచు,)

అశ్వ—ఆరే దుర్మార్గ నీవే నన్ను అవమానింపఁ దలపడితివా?

గీ॥ అర్జునుఁడు నిన్ను విడువఁబోఁ డాహవమున
తప్పక వధించు బాహుదోర్దర్పమునను
ఇంక నెన్నాళ్ళు లిట్టుల నెగిరెదవు
చాలు లే! సంతసించితి! చాలుచాలు!

విక—అయ్యలారా ఇప్పుడింతగు నిన్ని నీతులు చెప్పుచున్నారే నాఁడు నిండు పేరోలగంబున ద్రౌపదీసతికి బరాభవము జరిగింపఁబూ నొక్కరైనను యీ రాజరాజును "నీకిది తగ,, దని వారింపఁజాలిరా?

అశ్వ—అప్పుడు నాయనా చిన్నవాడనైనను తెన్నఁబలికితిని దురాత్ములనియు. త్రీణమానఁ గార్యము లాచరించువారికి నీవుగాని నేను గాని, తదితరులుగాని తుదకు దైవముగాని పద్భివాకించినను వినరు డెవ్వరేమి చేయఁజాలుదురు.

భీష్మ— ఓయీ కర్ణవికర్ణాశ్వత్థామలారా! ఇంకనైన శాంతివహించి యీ ముకుందుఁడు తపోనిష్ఠాగరిష్ఠులగు మునీంద్రులకైన దుర్లభదర్శనుండగు శ్రీకృష్ణుని వాక్యామృతము గ్రోలనిండు.

శ్రీకృ—సుయోధన! నీవు పాండుపుత్రుల కెట్టియపకారములఁ గావించితివో యొక్కసారి తలఁచుకొనుము. ఒకటా! రెండా? లెక్కకు మిక్కిలిగ నున్నవి.

సీ॥ అరయంగఁ దప్పులేదంటి నీవలనఁ
గొకనాఁడు సేసియు నొక్కనాఁడు
సేయవె నీజనించినయాది యాదిగా
నుడుగక పాండవేయులకుఁ జాల

నెగ్గుసేసితి విషమిడి పెనుఁబాముల
గఱపించి వీరిలేఁ గట్టిత్రోచి
లక్కయిల్ గాలిచి పెక్కుభంగులఁ బెంపఁ
దలఁచినఁ బాపకధర్మరతుఁ

ఆ॥ జేసి నగడి రాచసిరినొందియున్నఁ జూ
పోపకీవు తీవ్రపాపబుద్ధి
గవలిజూదమొకటి కల్పించికపటంబు
సేయ దానసెల్లచేటుఁబుట్టె॥

అదియునుగాక గొల్వుకూటంబున ద్రౌపదిని పరాభవించుట న్యాయ
మగు కార్యమేనా?

ఉ॥ అప్పుడుసీఁ గర్ణుఁడును నాడినమాటలు గొల్వులోపలం
జెప్పఁదునట్టివేకులము శీలముగల్గినపుణ్యకాంతక
ట్లొప్పమిసేయఁ బల్లఁ గానియున్నజనంబులు వించుచుండఁగాఁ
దప్పకయింతలేదను విధంబది నీకచనుం గుమారకా!

సుయో—ఏమైనను సరియే. నేను పాండునందనులకు పాలీయ నం
గీకరింపను.

ధృత—నాయనా దుర్యోధనా పాండవుల పాలు మయిదూళ్ళిచ్చినఁజా
లుననంటిరిగదా అదియునీకుఁ గష్టమయ్యెనా?

దుర్యో—తండ్రీ!

గీ॥ చాలునైదూళ్ళనిచ్చినఁజాలునంచు
నట్టులేదేసి రణమున కరుగుదుమని
పాండుపుత్రులు కబురంప పాఱొసఁగుట
అపజయంబును బొంది నట్లగునుకాదె?

దుర్యో—(కర్ణుని, దుశ్శాసన శకునిలను ప్రక్కకుఁ గొంపోయి) మిత్రు
లారా! కృష్ణరాయబార విశేషముల నాలకించితిరిగదా! కర
వ్యము నెఱిఁగింపుము

కర్ణు—నాలోక యుపాయము స్ఫురించుచున్నది

గీ॥ పట్టియాతని జెరఁబెట్టి పాండవులకు
దిగులుపుట్టింతమంతటఁ దెగక యెత్తి
వచ్చిరేని యనిర్జింపవచ్చుఁగోర
కెల్లఁబుచ్చిన నరకంబు లేమినేము.

దుశ్శా—అవనీతని బంధించుటయే కర్తవ్యము కావునతత్ప్రయత్న ములకుఁ గడంగుదము,

సాత్యకి—ఓధృతరాష్ట్రమహీపాలా! నీకుమారుఁడు కుటిల చిత్రజత నము సలుపఁబోవుచున్నాఁడు.

మ. ఆదిక్పాలుర శక్తిదుర్గమత నయ్య భూపుపైఁబోరఁగా
చెదరన్మిన్నదమై చేతఁగను జయశ్రీకాంతుడైశ్యాంతకుం
బాహవందాసుఁ బల్కుచున్న వనలంబుంజీరఁ గింతగా
వనమాహించి యుద్ధకాగ తమదుగ్రంగ్రంబుఁ బోవునే!

విదురుఁడు—ఏమీ? దుర్యోధనాదులు ధరమాత్ముండగు శ్రీకృష్ణభగ వానుని బంధింపదలచిరిగా? ఓధృతరాష్ట్రభూపాలా!

ఉ॥ భూవర! నీతనూభవులు పుణ్యునగణ్యు నగ్రిమున్ హరిం
గేవలమర్త్యుఁగా, దలచి కట్టిన బట్టిన దారుమంటపై
వావిరిఁగమ్మ నాశలభవర్గము చాద్పునమంది పోరికా
లావధియయ్యె గావలయునక్కట వారికివారివారికిన్

ధృత—విదురా! నేనేమిచేయుదును ఇప్పుడు కుత్సితులంగన ఏను మహాదు రదృష్టవంతుడనైతిని నిక్కముగా

గీ॥ మృత్యుపాశోపహతుఁడయ్యె మీఁదు లేక
సూతనందనుతోఁగూడి నాతనూజుఁ
డకటనాశంబుఁ బొందువాఁడయ్యె నకట
నింకఁజేయంగనగునది యెది చెపుము

కృష్ణ—ఓ అంబికానందనా! నీకుమారుఁడు సుయోధనుని నన్ను బంధింపనిమ్ము.

ధృత—సుయోధనా ఏమీ? అఖిల లోకాధినాథుఁడును, సకలపాప ప్రభంజనుఁడును, మునిజన వంద్యుఁడును నగు శ్రీకృష్ణుని బంధింపనెంచితివా?

చ॥ అలవియెరుంగకిట్లు దనుజారికిఁ గీడొనరింపనీవు నీ
తులువలు నుత్సహించితిరి దుష్టులార సమీరణము జోఁ
కలవడి పట్టవచ్చునె మహాద్రిఁ గదల్పఁగఁ బోలునే దవా
నలుఁ జమరంగ శక్యమె వినాశముఁ బొందెద రేమి సేయుటన్॥

కృష్ణ—రమ్ము దుర్యోధనా నీకోర్కె యొప్ప నన్ను బంధించి, యేమొనర్ప నెంచితివో యది కానిమ్ము.

(విశ్వరూపము జూపును)

భీష్మ ద్రోణాదులు—ఆహా! మా తనువులు సఫలతఁ గాంచినవి జగదేకవంద్యుఁడగు శ్రీమన్నారాయణుని దివ్య స్వరూపమును గని ధన్యులమైతిమి.

ధృత—ఓహో శ్రీకృష్ణుఁడు తన విశ్వరూపముఁ జూపించినట్లున్నది. వాసుదేవా!

క॥ కరుణింపుము సంశ్రితభయ
హరణదురీణా సహింపు మజ్ఞానంబున్
శరణంబు వేఁడెద భవ
చ్చరణంబులు గనుఁగొనం గృప సేయఁగదే॥

(శ్రీకృష్ణుఁడు ధృతరాష్ట్రునకు దృష్టి నొసంగుట,)


ధృత—ఆహా నా నేత్రములు సాఫల్యము గాంచినవి ఆహాహా! శ్రీకృష్ణభగవానుని ఫాలరంగమున బ్రహ్మ, వక్షమున విరూపాక్షుం డును, వదనమున నగ్నియు, పార్శ్వంబుల నింద్రయమవరుణుల జే

రాదిత్యవసు విశ్వదేవాశ్వినులు అహా! నా జన్మతరించినది! వసుదేవా! దుర్లభమగు నీదర్శనమునుగాంచి, యాలోచనములతో భావభూయిష్ఠమైన ప్రపంచమును మాయాజాలను కృష్ణా! నన్నుఁ అంధునిగావింపుము.

శ్రీకృ—అట్లనేయగుఁగాక! మామా! పోయివత్తును. భీష్మద్రోణాది మహాత్ములార! నాకు సెలవిండు. సుయోధనుఁడు సంధికంగీకరించనియెడ మనమేమి చేయఁగలము?

[నిష్క్రమించును]

(తెర పడును)



శ్రీకృష్ణరాయభారము

చతుర్థాంకము

ప్రథమరంగము

ప్రవేశము శ్రీకృష్ణుఁడు, కర్ణుఁడు

కృష్ణు—కర్ణా! నీకేను గొన్నిరహస్యముల నెఱిఁగింపఁదలఁచి యిచ్చటి కిఁగొనివచ్చితిని నాపలుకుల సావధానమతివై యాలకించి, తదనంతరము కర్తవ్యమునకుఁగడంగుము.

సీ. నీవువృద్ధజనోప సేవివిధర్మవిం
వేదివి తెలియఁగ వినుముసిద్ధ
మంత్రబలంబున మార్తాండువరమున
గన్నియతఁ గొంతిఁగన్నవాఁడ
వగుటఁ బాండునృపాలునకు సుతుండవు
ధర్మమార్గంబిది ధర్మతనయుఁ
డాదిగాఁగలతమ్ము లందఱునాచేత
[illegible]

ఆ॥ పుత్రమిత్రబంధు భూరిసేనాసమ
న్వితముగాఁగఁగొలిచినన్ను రాజ్య
భారసహనమునకుఁ బట్టంబుఁగట్టుదు
జ్వలుఁడవగుదుమయ్య వారికడకు!

నిన్ను నేను సామ్రాజ్యపట్టాభిషిక్తుఁ గావింతును ధర్మరాజు యువరాజై నీకు పచరించు నీవు ద్రౌపదిని, పాంచాలియు నీకును ప్రేమభాజనమై మెలఁగుఁ గావున నామాటల నాలించిరమ్ము.

కర్ణ—కృష్ణానీవు నాలోని నిజమెఱిఁగియు నూర్జించితివి

చ॥ వెడవెడ యేనుఁ దొల్లి పడిపించి పుంగని కుంతి యెంతయుం
జెడఁదివైచిపోయఁగృపఁ జేకొని సూతుఁడు దెచ్చి సాకుమం
గొడుకుగఁగా నిక్కడఁ బ్రియముంగనిచ్చెఁ బెంచె ప్రేమన
ప్పుడతియూనప్పుడు పగతుఁ బస్తతిఁ బెంచె ప్రజ్ఞకాలమై

నాటఁగోలె జాతకర్మాది సకలసంస్కారములను జేసి ప్రేమాతిరేకం బున నొక్కవాఁడేని మెడఁ బాయుఁ బాలకునాఁకివిడిచి నే నెట్లు పాండునందనుల కడఁ జేరఁగలను? అదియునుగాక రాధరాజో

ఉ॥ సూతసుతుండు వీఁడనక సూనులతమ్ములకంటె నాపసం
ప్రీతియొనర్చి తేజమును బెంపును నాఁటికి నాఁటికగ్గలం
బైతనరారనన్నుఁ దనపుంతటి మానిసిఁజేసియుండ నే
నేతఱిఁ బూఁది యామనుకులేశ్వరుఁ బాయుదుముట్టవచ్చునే.

నిక్కముగా పాండవులలో శూరాగ్రేసరుండగు నయ్యర్జునుని రణరంగ మున నెదిర్చి మోడింపఁగలవాఁడను నేనేయని దుర్యోధనుఁడు గాఢముగా విశ్వసించియున్న యెడ నేనెట్లు పాండవులఁ జేరువాఁడను వాసుదేవా! ఉన్నదియున్నట్లు పల్కితిని న్యాయమునీ వే తెలుపుమా.

కృష్ణు—కర్ణా!

మ॥ దయనాయాడినమాటద్రిగొనవు సంతాపంబు దెచ్చుంజుమీ
స్వయమెల్లం బుడమీకు పడ్జునునితో మాత్సర్యమైనంబరా
జయమందెన్ పచ్చితియొండెంగాక గెలువన్ శక్యంబె వక్రేంద్ర
తియ కాలంబగునప్డు నీ మనము శాంతింబొందగ నేర్చునే.

కర్ణా! గాండీవి నాహావమున నేను సారథినై యుండ నీవు జయించుట కల్ల—!
ఈధర్మయుద్ధమున విజయలక్ష్మి పాండునందనులనే వరించును
గాని; కౌరవులను వరించదు అదియైనవాస్తవమందువా.

కర్ణు—బావా! నీవాడినమాటలు నేను కాదనగలనా ఈ యుద్ధము
విషయమై రాజరాజునకుం బ్రోత్సాహ మొసంగిన శకునిదు
శ్శాసనులను పొందనూనుటలు స్నేహము చేసికొన్నచో నేను
పాండవులను జేరుట కాటంకముండదు నాకింక సెలవిమ్ము.

అనుబంధము ౪
[నిష్క్రమింతురు]

ద్వితీయరంగము
కుంతి - కర్ణుడు

కుంతి—నాకేమియుం బాలుపోకున్నది కర్ణుని జన్మరహస్యము నెఱింగించి వానిని నాకుమారులతోం జేరునట్లు కావించితినేని రణంబు నిలిచిపోవును. ఇంక యత్నములేను ఆతడు నదీతీరమున కరిగినట్లు గదా పరిచారకుండు చెప్పినది కావున నదికేగి వానితో ముచ్చటించి కర్తవ్యము నాలోచింతుంగాక! (వెళ్ళును)

కర్ణ—[జపానంతరము కుంతినిజూచి] ఏమితల్లీ! నీరాకకుఁగతంబెద్ది

కుంతి—నాతండ్రీ! బాల్యమున మంత్రబలముచే సూర్యభగవానుని బ్రీత్యర్థము రావించుకొని నిన్నుఁగన్నవిషయము నీవెఱుఁగవు నాకుమారుఁడవై నాయనా! రాధేయుఁడవనిపించుకొన నేల కౌరవపాండవనాథుఁడవై ధరణినేలుము. నాకుముద మొసఁగూర్చుముతండ్రీ!

అశరీరవాణి—ఓకర్ణ! నీవు భానుజుఁడవు సందియములేదు

కర్ణ—అమ్మా! సూర్యానుగ్రహంబున నీవు కన్యవైయుండగా జన్మించినందున నదిరహస్యమైనట్లిఁకది నేనుపాండవులకగ్రజుఁడ ననిపించుకొందునేని యీరహస్యము లోకమునకుఁ బ్రకాశమగునుగదా అదియంత సమంజసమైనదా? అదియుఁగాక

గీ॥ విజయవిక్రమంబు విఖ్యాతమైయుండ
నేను గుంతికొడుక భానుజుండ
ననుచు నలసఁజేరనరిగిన నతులకీ
ర్తి వెలసి పోయెనన వేయునేల?

ఇంతవరకున్న దుర్యోధనుని యన్నముందిని విశ్వాసపాత్రుఁడనై పాండవులతో నెట్టుకలియుదునుగ? అమ్మా! క్షమింపుము.

ఉ॥ నీవలుకెంతవోలినను నిర్ణయమిట్టిద కాసిరియొండులే
దీవసమీఁదిభారమున నీవిటిపచ్చతిగాన పాండవుల్
స్వఁవదిరేనిఁ జంపనగ నేయక చెప్పెదసవ్యసాచి పైఁ
గోవను పెద్దవాఁడు నమకూరినబట్టితఁ జంపుదుఁజుమీ॥

కావున మాతా! నీకొమరు లెట్టును నైదుగురే కావలయుఁగాని ఆర్వురుగా నేరరు. అర్జునునితోనే పోఁగదమ గాక నీవు నకులసహదే

వుల చింతకేపోను నాకవసమయమిది కావున నిశ్చింతవై యుండుము తల్లీ!

కుంతి—దైవనిర్ణయ మెట్లున్నదో గదా! నాయనా! నీవు నాతో ననినట్లు చేయుట మరువకుమా?

(నిష్క్రమింతురు)

తృతీయరంగము

(శ్రీకృష్ణుఁడు, పాండవులు

ఉపప్లావ్యమునఁ బ్రవేశింతురు)

ధర్మ—వాసుదేవా! నీరాక మహానందము గలిగించినది, దుర్యోధన సభావిశేషములఁ దెలిపి మాకానంద మొసఁగూర్పుము

కృష్ణ—యుధిష్ఠిరా!

గీ॥ బహువిధంబులఁ బలుకు నావలుకు లెల్ల
జీదరకనువది తనపెడ చెవులఁ బెట్టి
యారకారపుఁ బరుసమాటలిచ్చి యవమా
నించె దుర్యోధనుఁడు వేయుఁ జెప్పనేల!

భీమ—అట్లయిన భీష్మవిదురాదులేరును సుయోధనునకు న్యాయాన్యాయవిచక్షణ మీయెడ నగత్యంబని చెప్పలేదా?

కృష్ణ—చెప్పలేమి! ధృతరాష్ట్రుఁడనేక విధంబుల బోధించెను ఆమూర్ఖుఁడు తండ్రియాడిన పలుకులకన్నిటికిఁ బ్రతికూల సమాధానము లొసంగుచుండ నతఁడేమి చేయఁగలఁడు? భీష్మద్రోణాదులు రాజరాజు నుద్దేశించి "నీకిది తగదు, నీతండ్రివాక్య

ధుఁడైయుండ రాజ్యపరిపాలన భారమంతయు పాండురాజే వహించె కావున వారికి నగము వారికొసంగుము లేనిచో నీవు చెడిపోవుదువు నిజము నామాటలు నమ్ము, మని నొక్కి చెప్పిరి యెంత చెప్పినను వినక — చేయనని ఖండితముగా జనకుని ధిక్కరించి కర్ణాదులవెంట రాకొలవు విడిచిపోయి నన్ను బంధింప నుంకించె.

అర్జు—ఏమీ? సకలలోకనాయకుఁడగు శ్రీకృష్ణునే దుర్యోధనుఁడు బంధింపఁ దలచెనా? ఆశ్చర్యము! వానికి దేహోఁగాలము. తరు వాత నేమైనది?

కృష్ణ—విశ్వరూపము ప్రదర్శించితిని దుర్యోధనాదులు భయభ్రాంతు లైరి. ధృతరాష్ట్ర భీష్మద్రోణాదులు శోక సాగరమున నోలలాడిరి. వచ్చి వారితో మాటలాడుట నిష్ప్రయోజనము.

ఉ॥ యుద్ధము కాక కార్యమును [illegible] నేర్పునే
బుద్ధులు సెప్ప వాక్యముల బోలవినండు; [illegible]
బ్బునిఁ జేయఁజూచెనను బట్టి సుయోధనుఁడింక నయ్యసం
బద్ధునితోడ సంధి కెనుపాయము నా మదిఁదోఁపఁ గెన్నఁడున్॥

కావున సంగరము సేయుటే కర్తవ్యము.

ధర్మ—శ్రీకృష్ణా! అనుజులార!

ఉ॥ కౌరవకోటిచేత మనకష్టపుఁబాటు దలంపువచ్చినం
గ్రూరతఁ జేష్టితంబు సహనంబు గొనంగ నుదుండె బంధువర్గముం
ఘోరముగా వధించుటకు, గోల్కొనుచున్నది బుద్ధి మీరు ని
ర్ధారణ సేయుఁడా హితము ధర్మసగుణ మెయ్యది వృత్తమెయ్యదో

అర్జు—[illegible] రణ [illegible] వేరొక [illegible]

ఉ॥ హితము ధర్మమయుండగవు నిట్టిది నామనమేమి సేర్తు మ
చ్యుతుఁడు సమస్త ధర్మపరిరక్షకుఁ డావిదురుండుఁ బాండుభూ
పతి సతియుండఁగాఁ బలుకు పల్కులఁ సందియమొల్లఁ బాసి ని
ట్లితఁడు రణంబు సేయుఁడన నింకవిచారము లేల నేటికిన్॥

ధర్మ—అట్లయిన భీష్మునంతటివానిఁగూడ లెక్క సేయని వివిధవ్యూహ విధిజ్ఞతకలవాని పేరు తెల్పుఁడు. అతఁడే మన సేనకు నాయకుఁడై యుండవలయును.

సహ—బాహువీర్యఘనుఁడు మత్స్య దేశాధినాథుఁడు లేఁడా?

నకు—అగ్రజులారా!

చ॥ బలగమఁ బెంపుఁ దేజమును బాహుబలంబున నగ్గలంబు పె
క్కు లెఱుఁగు గార్యఖడ్గములకుం దగు శ్రోవలు ద్రోణులందు భీ
ష్ములదెసఁ గోపముం గలఁ డమోఘపరాక్రమశాలి నీబలం
బులకధినాథుఁగా ద్రుపదభూపతిఁ బట్టముఁ గట్టుటెట్లుకో॥

అర్జు—

సీ॥ అగ్నికుండమున ద్రోణాచార్యునకు నాశ
మొనరించుదానికై యుద్భవించి
రథరథ్యములు ధనుర్బాణంబులును దను
త్రాణఖడ్గములు సద్దామలీలఁ
దనతోన జన్మించ దహనశిఖామూర్తి
భుజవీర్యవిక్రమస్ఫూర్తిశాలి
సైన్యనాథుండు ధృష్టద్యుమ్నుఁడగుననీ
తఁడె దర నాతఁడు తక్కనొరులు

గీ॥ భీష్ము తాఁకోర్వఁ డగ్గింపు బిరుసు ధైర్య
ధనఘనుండు శిఖండి భీష్మునకు మృత్యు

వైజనించినవాఁడు మహాబలుండు
దండపాణునకుఁ జేయ నతండుదగును.

కృష్ణ—అర్జునుఁడు చెప్పినది యుక్తముగ అనుసరణీయముగ నున్నది అట్లొనర్తము

ధర్మ—వాసుదేవా! మన అక్షౌహిణులకుఁ బ్రత్యేకముగ నెవరిని నాయకులుగ నిర్ణయింపఁగోరెదను.

శ్రీకృ—ధర్మరాజా! సందేహింతువేల?

సీ॥ కటువరాక్రమనిధి పాంచాలపతియును
మానఘతేజుండు మత్స్యవిభుఁడు
శత్రుభీకరమూర్తి సాత్యకియును జరా
సంధాగ్రతనయుండు శౌర్యఘనుఁడు
సహదేవుఁడును ధైర్యశాలి యాదవశిరో
మణిచేకితానుండు మహితవిభవ
ఖ్యాతియగు శిశుపాలతనయుండు దోర్దర్ప
దుర్దముఁడు ధృష్టకేతుండు సమర

గీ॥ లంపటుండు శిఖండియు లావువెరవు
గలుగునీయెడ ననురక్తిఁ గలరుసాల
బెంపుగల రుక్మమెట్టిన తెంపుగలరు
కొరిపతులుగఁ జేయ నక్షౌహిణులకు

ధర్మనందనా! మన సైన్యమున ససహాయ శూరులెందరో గలరు! ఎట్లును కౌరవసైన్యము నిస్సారమైనదే; ధైర్యమువహించి, సంగ్రామమునకు సేనల నాయితపఱుపుము.

ధర్మ—నీవు చెప్పినచొప్పున చేయుదము (ధృష్టద్యుమ్నునకు సైన్యాధిపత్యముఁ గట్టి, అర్జునువంక చూచి) అర్జునా! శ్రీకృష్ణుఁడు సారధిగానుండ నీవురణంబున విజయుండవై మరలిరమ్ము.



ఓం

శ్రీరామ జయము

అవిఘ్నమస్తు

శ్రీకృష్ణరాయభారము

పంచమాంకము

[illegible]

[illegible]

భాను—(నిద్రలో కలవరించుచు.)

చెలి—(స్వగతము) ఏమిటి రాణిగారు నిద్రావస్థలో కలవరించుచున్నది. బహుశః ఏదో దుస్స్వప్నము గాంచి యుండును.

భాను—అయ్యో! అయ్యో! నాథా! రక్షింపుము! సర్వరక్షకా రక్షింపుము.

చెలి—అమ్మా తల్లీ! ఏమమ్మా ఇంతవేళ భ్రమించి మేలుకొనవు లెమ్మా.

భాను—[లేచి] సఖీ! [illegible]

చెలి—నీయా[illegible] [illegible]దే యున్నావు [illegible]ంత[illegible]డవు వి[illegible]శ్రమించి, [illegible]

భాను—చెలీ! [illegible] ?

చెలి—[illegible] సర్వ ము[illegible], అని [illegible]

భాను—చెలీ! [illegible] శస్త్రముల [illegible]రిం[illegible] [illegible]ను[illegible] నాంతని [illegible] [illegible]ంను, మనసు నా హృదయ[illegible] [illegible] [illegible]ది

చెలి—[illegible] పాండవు [illegible] [illegible]కే[illegible]రించుట [illegible] [illegible]ను నీహృదయ[illegible]

భాను—చెలీ! [illegible] [illegible]రవుసకు రా[illegible] [illegible]న్నది ఏమి [illegible] [illegible]నుసిరా [illegible] [illegible]యును [illegible] [illegible] [illegible]యించు[illegible]ంతయు [illegible] [illegible]ముల బలము[illegible]చి [illegible] [illegible]హింప[illegible] గదా! ధర్మ[illegible] [illegible]కే జయము[illegible]పని [illegible] [illegible]ను [illegible]తు[illegible]న్నరు [illegible]డవుల బల మ[illegible] [illegible]ంగక [illegible] అకటా! [illegible]మెట్లు న్నదో గదా!

చెలి—అమ్మా! విచారింపకుము సంగ్రామవిషయమై తలంచి. నీహృదయము నాందోళనాయత్తము గావించుకొనకుమమ్మా! నీనాథుఁడు రాజరాజమాత్రము సామాన్యుఁడా? భీష్మద్రోణాశ్వత్థామలు, కర్ణుఁడు, ససహాయశూరులు కారా తల్లీ! పట్టపగలు గాందిన స్వప్నములు ఫలరహితములని యెఱుంగవలెనో. కావున శంకవీడి నిశ్చింతాత్మవై యుండుము

[దుర్యోధనుఁడు ప్రవేశించును]

దుర్యో—ప్రాణేశ్వరీ! ఏమిచేయుచున్నావు?


భాను—నాథా! నాకేమో భయముగనున్నది కాఁబోవు మహాయుద్ధమున కీస్వప్నములు దుర్నిమిత్తములుగఁ దోఁచుచున్నవి.

దుర్యో—ప్రేయసీ! అట్టిభయమును విడనాడుము కురుపాండవయుద్ధమారంభమైనది విజయలక్ష్మి మహాయోధులతోఁగూడిన కౌరవులనే వరించును గాని, అన్యథా కాఁజాలదు. నీవానంద భరితాత్మవై యుండుము

అనుబంధము 4

(నిష్క్రమించును)





శ్రీకృష్ణరాయబారము

షష్ఠాంకము

ప్రథమరంగము

దుర్యో — మహాయోధులారా! శ్రీకృష్ణరాయబార నిరాకరణమువలన పాండవులు సంగ్రామారంభులై, సేనాపరివృతులై యుద్ధం చుచున్నారని చారులవలనఁ దెలిసికొంటిని — కావున మనము కూడ యుద్ధారంభము సేయవలయుఁగదా!

సీ॥ అతిభయంకరుఁడు ద్రోణాచార్యుఁడును రణో
త్సాహాలంకారుండు రాధాసుతుండు
శరతత్త్వవేది యశ్వత్థామయును భూరి
బాహావిలాసుండు బాహ్లికుండు
శౌర్యవైభవశాలి శల్యుండు ధైర్యసం
పన్నిధి గృపుఁడును బ్రకటశక్తి
సారదుర్జయమూర్తి భూరిశ్రవుండును
దర్పోజ్జ్వలుండు గాంధారపతియు
గీ॥ సుగ్రితేజుండు కృతవర్మయును బ్రతాప
ఘనుఁడు గాంభోజుఁడును బరాక్రమధనుండు

సింధురాజును బతులుగాఁజేసి గోరి
కొనఁగఁదగు వారలకుఁదు నక్షౌహిణులకు॥

ఓయోధాగ్రేసరులారా! మిమ్ము పదునొకండు అక్షౌహిణులకును నాయకునిగాఁ జేయుచున్నాను. మీ సహాయ్యమువై మీ శౌర్యసాహస పరాక్రమములపైన విజయ సంభారమడి యున్నది మీరిఁక నే నివిశేషముగాఁ జెప్పవలెను? (భీష్మునుద్దేశించి) పితామహా!

చ॥ నెఱిఁబడియాజి నిమొనలు సేరపు గూడి తగఁ జరింప నిం
దరమున నొక్కఁడైనఁ జక్కఁదప్పఁగదా బహుదేశవాసులిం
దరొకటి సేయుచో వెరపుదప్పక చెల్లుటయెట్లు గల్గు
సి త్రైఁగోక చాలువానిఁ బలుతీప్పనఁగాక పొసంగ నేర్చునే

అదియునుగాక—

ఆ॥ అమరసేనలనుద ంటిపఱింప
నేరకునికిని కురు మారుమొగము
గానొనర్పవలసెఁగదె సమస్తసే
నలను నీవయరసి నడుపవలయు॥

కావున నో మహాత్మ!

గీ॥ "సర్వసేనాధిపత్యంబు నిర్వహించ
నీవు దక్క నిందొక్కరు నీవయరసి
చెప్పుమా కలఁడే నిరక్షింపుము సుమ్ము
బూనికట్టంబుఁదాల్పుము పోడిచిగెలుము

భీష్మ—గాంధారేయ!

గీ॥ మీరుఁ బాండుసుతులు నారయ నాకొక్క
రూపకార్యమున్న రూపువలుక
వలయుఁగయ్యమైన పత్తుమీలోన నా
యమునకిచందమునకు నుచితమిదియు॥

నాకొక సంశయమున్నది అది తీర్చినఁగాని నేను సంగరభూమికి రానో
వను.

గీ. మాన్యకర్ణుఁడొండె నన్యుండొకయ్యంబు
సేయుబనుపుమిట్లు సేయువాఁడ
నైనఁగాని సకలసేనాధిపత్యంబు
బూననేరఁజాలన్న భూమిపతియ

కర్ణుఁడు—సుయోధన! ఈవిషయమును గూర్చి నీకేమియు నాలోచింపనగత్య
ములేదు.

క॥ ఇక్ష్వాకు క్షాత్రాగ్రణిం
జెప్పంగా నేలమున్న చెప్పితిఁగాదే
యొప్పుడు భీష్ముఁడు నని నే
నిప్పుడు కీర్తించువాఁడనటు సభలోనన్

దుర్యో—పితామహా! నీవు సర్వజ్ఞుఁడవుగదా!
భీష్ము—సరే ఇప్పుడు సైన్యాధిపత్యమును పూనుటకంగీ
కరించినాను—
దుర్యో—ధన్యుఁడను. అనుగ్రహింపబడితిని

ద్వితీయరంగము

బలరాముఁడు పాండవులు—కృష్ణుఁడు ప్రవేశింతురు

బల—యుధిష్ఠిరా, కౌరవులకు మీకును గూడ సంగ్రామము
జేయుటకే నిశ్చయించితిరా? ఉభయదళంబుల నిట్టి పోరు జరుగనం
దుల కెంతయుఁ జింతించుచున్నాను

గీ॥ ఇట్టిదానికి నోర్వక మొదటఁ జేసి
కృష్ణుతోడఁ జెప్పితిఁ గినిసియుండె

రంగువారికిఁదగఁజెప్పినమంగళంబు
సేయుమని యెంతచెప్పినఁ జేయఁడయ్యె
అక్కటా ఇట్లుజరుగునని యెన్నడును దలంపనైతిని. ఇరుపక్షములవా
రును నాకు గావలసినవారే కదా!

ఉ॥ కావునవీరికిన్ జయము గల్గుటనిశ్చయ మెల్లభంగులం
బావనిజంబువారికి నసంశయమై యిటులుండదీని నె
ట్లేవిధిఁజూడనేర్తుఁ దగనింతపవీణుల నేనచేసితిం
జూవె సుయోధనుం బవనసూనుని నోఁడోరుఁజంపజూతునే?
స్వనీరణంబు చూడఁజాల. తీర్థయాత్రలఁజేయుదును పోయివత్తును.
[నిష్క్రమించును]

తృతీయరంగము

భీష్ముఁడు దుర్యోధనుఁడు
ప్రవేశింతురు

దుర్యో—పితామహా! మనసైన్యములోని అతిరథమహారథాదుల నిరూ
పింపుమా?

భీష్మ—సుయోధనా!

సీ॥ నీవతిరథుఁడవు నీతమ్ములందరు
సమరథశ్రేష్ఠులు సంగరమునఁ
బరసవీరులు పాంచాలసేన ని
ర్జింతురు నను నేన చెప్పినాఁగ

నర నాథేంద్ర మీ రెఱుంగుదురు యో
ధాగ్రణి కృతవర్మ యతిరథుండు

ఆ॥ వాసుదేవుతోడి యీసువాదల్లుక
విడిచెనిప్పుఁగూడి విక్రమమునఁ
బెరుకొనఁగఁజాలు భూరిశ్రవుండతి
రథుల మొదలియునికి రక్షణముందు॥

గీ॥ అతిరథోత్తముఁ డిప్పాటియందు మేటి
కృపుఁడుతనపెంపు వాటించిగెలుచుఁదచ్చుఁ
గాని నాలుగుదెరఁగులనేసలకును
దివియఁడించుకయును నరదేవముఖ్య॥

అదుగో చూచితివా!

మ॥ వరదివ్యాస్త్రవిదుండు బాహుఘనుఁ డశ్వత్థామ గాండీవితోఁ
బురుడింపందగువాఁడు వీనికెన యీభూలోకసంచారు లె
వ్వరు లేరీతఁడు బ్రాహ్మణుండగున భావంబూనగానోర్వ మిం
దరమూహింపఁగ వేదకాసిజము చందంబయ్యెడుం బోరులన్॥

కర్ణచరిత్రము రహస్యమొండుగలదు స్వామీ. వినుము.

సీ॥ నీకుఁ బెగ్గడయును నెయ్యంపుఁ జెలియునై
కయ్యంబునకు నెపుడు కాలుద్రవ్వుఁ
బాండుపుత్రులతోడి పగకు నిన్నునకొల్పుఁ
గొలువునతజ్ఞులుపలుకునట్టి
రాధాసుతుండర్ధరథుఁడుగుండలములఁ
గవచంబుఁ బోవుట కారణముగ
భీరువారినివాఁడు వీఁడు కృప బెద్ద
పరశురాముండు శాపమునఁ బ్రీ?

గీ॥ యస్త్రవీర్యంబుఁ జెరిచె నట్లగుట పేఁడు
పార్థుమార్గణ మానంబుఁ బ్రాణములును
దనదుసొమ్మగఁ దక్కించుకొనఁగ నేమి
యెల్లవారికి నెంతయుఁ దెల్లమధిప

కర్ణు—ఏమి గాంగేయా! నాలోనిలోపము నీవుకన్గొన్నట్లు సంభాషించు
చున్నాఁడవు ఇఁకనిట్టి బింకములాడకుము
రాజరాజ! సుయోధన!

ఉ॥ కర్జముఁదప్పనీయెదురఁ గష్టపుమాటల కేలయోర్తు రీ
దుర్జనుఁడైన శాంతన వృద్ధోర్బల మేటిది యీతఁడాకఁ దుర్గ
వర్జితుఁడైననేమి స్వపక్షముఁ గుందుట యొంటఁ బాయునే
యుర్జనవత్సపాతి యితఁ డాలము మేకొని చేయుఁ డుంజుమీ॥

ముదిమివలన నోటికివచ్చినట్లెల్ల మాట్లాడు వీరిమాటలు పాటింపఁదగినవి
కావు.

భీష్మ—కర్ణా!

చ॥ ముదుకఁడనైననాదు బలముంజలమున్ వివిధాస్త్రశస్త్రసం
పదయును బోయి నీగుఁరుభార్గవుచే వినుమాజిభూమి నా
కెదిరినవారు పెక్కడలనేమ ... రో ... ఁగున్ జగంబు నా
ముదిమియు నీకు మారుతనమా వరుసన్ విజయుండెరింగెడున్

అదియునుంగాక—

గీ॥ కార్యమును ఖడ్గమును నింత గలుగు నీవు
గలుగఁ జేటువాటిల్లె నికౌరవులకు
దీనిమమ్ముఁ బోటులెల్లను దీర్పనెట్లు
సాలెదము మంచిబంటవు సక్క నగుము

దుర్యో—పితామహా! అంగరాజ! మీరిరువురు నిట్లు పరస్పర వివాద
మునకు గడంగి [illegible] సేయు [illegible] ఇరువురు [illegible]

బున మనకు విజయము లభించుసాధనముల నరయవలెఁగాని
యిటులాడనగునా పితామహ! పాండవులలోన తిరథమహారథుల
నిర్ణయింపవే!

భీష్మ—రాజరాజ!

గీ॥ పాండుపుత్రులయు ద్రోణ దండికుఁగల
కలనిజంబేను చెప్పిఁగన్నమనసు
నొచ్చునీచిత్త మెట్లగునో యెఱుంగ
నాకు నిది యేమిటని రిత్తనకుమనుంకి

దుర్యో—పితామహా! అట్లనఁజెల్లునా? నాకోరిక చెల్లింపుము—

భీష్మ—అట్లయిన సావధానమతివై ఆలకింపుము.

గీ॥ అతిరథుండు యుధిష్ఠిరుండగ్నికల్పుఁ
డాహవంబున నప్రతిహతుఁడు భీముఁ
డతిరథశ్రేష్ఠుఁడతనిమహాబలంబ
మానుషము విక్రమంబనమాన మధిప॥

మ॥ నరుఁడీమానవమువాఁడనంగవశమే నాకంతవాకెడు నె
వ్వరు లేరింకనుబుట్టరాపులికి దుర్వారోద్యముండైన యీ
హరియందోడటి యేమిచెప్పుదు నతలడా నీసలంగాచు నొ
క్కరుఁడుంగీటడఁగించు నీబలములో గాండీవదుర్దాంతుఁడై

ఇంకనువారిలోని యతిరథమహారథుల నిరూపింతు నాకర్ణింపుము—

సీ॥ ద్రావదేయులు మహారథు లేవురునువారి
తరమ యుత్తరుఁడును ధరణినాథ
యతిరథవర్యుఁడయ్యభిమన్యుఁ డర్జున
వాసుదేవుల కెనవచ్చువాఁడు
లఘుచిత్రములు నేర్పు లావును తాల్మియు
గలఁడు తండ్రులపాటులేఁచుచుండు

గావునఁ జెడిదంబుగాఁ బోరుసాత్యకి
యతిరథోత్తముఁడు శౌర్యాన్వితుండు
గీ॥ పాండవస్నేహసక్తుఁడై యుండుఁగాన
యతఁడు మనమీఁదఁ బెద్దయుఁ గలిగి పెనఁగు
వీరలిరువురుఁ బటునని వారనమర
దొరలనొప్పింతు రీరా ధవరుల నెల్ల॥

ఎంతమంది మహాయోధులు పాండవసైన్యంబులందున్నను నన్నెదిరింపలేరు సుమీ కాని—

కం॥ పాండవుల దిక్కువీరుల
ఖండితబలులైన నామొగంబుఁ బసి యు
ద్దండతఁ జూపఁగలేరు శి
ఖండినినొక్కఁ దునిమింపఁగాని కుమారా!

(నిష్క్రమణ)

చతుర్థరంగము

కృష్ణార్జునులు ప్రవేశింతురు

అర్జు—బావా! వాసుదేవా!
గీ॥ కౌరవులలోన నిప్పుడవ్వారితోడ
ననిసేఁగడఁగుదునో చూచికొనఁగవలయు
నరదమిల్లన యుభయసైన్యములనడిమి
కేళిటుతో వకానిచ్చి నిలుపుమచట।

(కౌరవసైన్యంబువంకఁ జూచి. విషాదమును సూచించుముఖముతో) బావా!
దుర్మదాంధుడైన దుర్యోధనుఁడుకదా యీమహాసంగ్రామ
మునకు కారణభూతుఁడు? అక్కటా!

చ॥ సరసిజనాభ బంధుజన సంతతిఁగయ్యపు నేలఁ జూడఁగా
విరవిరఁబోయి మేనునిండ వెంట్రుకలెత్తుచుఁ గంపమొందెఁ జే
నిరతముగాదు గాండివమునిల్వఁగ నోర్వవు గాళ్ళు నేను ని
ష్ఠురతఁ జాలనొల్ల నొకదుర్మహి యేలుట యేటిసౌఖ్యముల్

మఱియును

ఉ॥ తాతలమామలన్ సుతులఁ దండ్రులఁదమ్ములనన్నలన్ గురు
వ్రాతము శిష్టకోటి సఖివర్గముఁ దుచ్ఛజనానురూపదు
ర్నీతివధించి యేఁ బడయునెత్తుటఁ దోఁగినరాజ్యభోగముల్
ప్రీతియొనర్చునే యశము పెల్లడఁగూర్చునె కెంపొనర్చునే?

కృష్ణా! నాకు కాళ్సేతులాడకున్నవి.

చ॥ అకటనిశాంతలో భయమునన్ నావలఁ జాటిలుకీడుగానఁ బా
లకధృతరాష్ట్రసూనులకు లక్కయిలు వయ్యెడు దానికోర్చిపో
రికిఁ దెగివచ్చిరక్కట లెచరెండు నతింగెదు నీవునేనుదీ
నికిఁ జొరనేల వీరినిటు నిర్దయఁ జంపిననేమి యయ్యెడున్

కృష్ణ—ఏమిదియర్జునా! రణభూమికరుదెంచి యిట్లుబంధునాశనముగు
నని, రక్తపాతకమగునని విచారింపదగునా? చాలుచాలు!

అర్జు—బావా!

సీ॥ అక్కట పూజార్హులగు ద్రోణభీష్ముల
నమ్ముల నొప్పింపనగునె చెపుమ
కొమరులఁ జంపుట మగవాడిగాదుకీ
డౌశనంబైన నత్యంతసుఖము

కడఁగి యెవ్వరిఁ జంపుఁగాఁ బెద్ద బ్రదుకయ్యె
నూహింపఁ బ్రదుకుఁ గావండు నాఁడు
వినుమట్టి ధృతరాష్ట్ర తనయులు గారెయీ
యొడ్డిన మొనలలో నున్నవార

గీ॥ లింద్రియముల నెల్ల నిగ్రహంబుఁ జేయుచు
నదరు శోకవహ్ని యాఁపనేక
యింద్రపదవి సేర నేనియుఁ గావున
భండనంబు సేయకుండువాఁడ.

కృష్ణ — వెఱ్ఱియర్జున! వెర్రియర్జున!
చ॥ వగవఁగ నేమియుం దగని వారికినై హృదయంబు గుందఁగా
వగచెదు బుద్ధిమాటలును వావిరి నాడెదు నీవు పండితుల్
వగతురె యున్నవారికి నవశ్యవిఘాతముఁ జన్నవారికిం
దగువగ లెల్లఁ జిత్తము ప్రదీప్తవివేకమయత్వ మొందినన్.
గీ॥ ఇట్టు లడుగంటఁ జేసి యెవ్వరి దెసకు శో
కంబుఁ బొందఁ గారణంబు లేదు
జీవుఁ డెల్లభంగిఁ జెడియెడువాఁడుగా
దలఁచితేని వగవవలదు మున్న॥

సమరరహస్యంబు నెఱిఁగింతు నాకర్ణింపుము
క॥ సమరంబు రాజులకును
త్తమకర్మం బిదియ పావృతస్వర్గద్వా
రము సుమ్మీ లెమ్ము దగఁగ
యుద్ధము సేయుము దీనికేల యనుమానింపన్॥
ఇదిగో చూడుము నా విశ్వరూపము జూపింతును
అర్జు — [విశ్వరూపము చూచి]

సీ॥ దేవనీదగు దివ్య దేహంబునందు సు
రాసురగంధర్వ లాదిగాఁగఁ
గలదేవతౌనులుఁ గమలాననుండును
సచరాచరంబైన జగమునాకు
దోఁచె ముఖంబులు దోర్దండములును బా
దములుఁగన్నులు ననేకములుగంటి
మకుటాదిభూషణ నికరంబుఁజక్రగ
దాద్యాయుధములు మాల్యాంబరములుఁ
గీ. బెక్కుగానవచ్చె నక్కజమైయుది
నడుము మొదలు దుదియనంగరాదు
తేజమప్రమేయ దేదీప్యమానసి
ద్ప్రకృతిమహిమ దుర్నిరీక్ష్యమయ్యె॥

గీ. అంబుపవమాన సూర్యచంద్రానలాది
వివిధతత్త్వంబులును నీవవిశ్వలోక
సంప్రవర్తన కరుఁడవు శాశ్వతుండ
వచ్యుతుండవు పుండరీకాక్ష! నీవు!

కృష్ణ—అర్జునా! ధైర్యము వహింపుము రణభూమికరుదెంది నిరుత్సా
హంబు జెందనగునా? లెమ్ము.

అర్జు—బావా! వాసుదేవా!

ఉ॥ మోహతమంబువాసెఁ దుటిమట్టినినీదు ప్రసన్నపీతసం
దేహుఁడనైతి గావరీదీప్త మహాకృతిఁ గాంచిబోధనం
స్నాహాని రామయుస్థిరమనస్థితిఁ బొందితిసర్వలోక ని
ర్వాహాని నోదసీవివిమల వాక్యముచొప్పున నెల్లజేసెదన్.

అదియేమి? అగ్రజుఁడు ధర్మరాజుల్లు పాదచారియైపోవుచున్నాఁడు

కృష్ణ — ఆశ్చర్యకరమగు ఆతని ననుసరించి యుండెను ఆతఁడు శ్రీ
ష్మాచార్యునకుఁ బోవుచున్నట్లున్నది పితామహుని సమ్మతి
నైకొనక రణమొనర్చుట యుక్తముకాదని యుధిష్ఠిరు
డు తలంచియుండనోపును

ధర్మ — (భీష్ముని సమీపించి పాదములకు మ్రొక్కి)

గీ॥ అనఘ! నీకెదిర్చి యుద్ధసేయువాడనై
యున్న నాజ్ఞఁగొనఁగ నిప్పుఁగాన
నెమ్మివచ్చినాఁడ నీచేత దీవన
వడసి చనిన నేను బగఱ గెలుతు॥

భీష్మ — ధర్మరాజ!

ఉ॥ చుట్టఱికంబులన్ మనసు సొచ్చినమాఁ గరఁగించివేసినన్
దిట్టతనంబువో విడిచి తీవ్రిణంబు కడంకదక్కి నేఁ
బట్టిన యాయుధంబు వెడఁబాసినఁ గాని వధింపఁబోలదీ
ట్టట్టన కేఁగు మిమ్మరస యింతక కాలము గాదు దానికిన్.

ధర్మ — మహాత్మా! నీవు రణంబున నున్నంతకాలము మాకు విజయము ల
భించుట కల్ల!

భీష్మ — కొంతవరకు యుద్ధము జరుగనిమ్ము.

గీ॥ ఇట్టివానిఁ గసన్న మీ రెరిఁగియుచటి
కిందరును వచ్చి యక్కటా యిట్టులడుగ
మీకు ప్రియమైన కార్యంబు మెయికొనంగఁ
గనుటకంటె సుకృతంబు గలదె నాకు॥

ధర్మ — ఉ॥ చిచ్చరకన్నుమూసికొని చేతిత్రిశూలముడాఁచి లీలమై
వచ్చిన రుద్రిచండమున వ్రాలుదు నీవనిలోన నోర్వఁగా
వచ్చునె నిన్ను నెట్టిముగవారికి నీకృప నాశ్రయింపఁగా
వచ్చితి మెయ్విధిన్ గెలువవచ్చు మహాత్మ యెరుంగఁజెప్పవే॥

భీష్మ—మీరు నిశ్చింతులై సంగ్రామమునకరుగుఁడు నన్ను జయింప
వారు కలిసికొనుఁడు

(ధర్మరాజు నిష్క్రమించును)

(శ్రీకృష్ణార్జునులు ప్రవేశింతురు)

అర్జు—

మ॥ మననేనంగలఁగంగ జేయుచుమదిన్ మందాకినీనందనుం
డున సంగ్రామ మొనర్చుచున్నవాఁడెతీయాటో దంబడంగించెదన్
నిన్ను మెప్పించెదఁ జూడుము ఖేచరులు కీర్తింపంగ విజృంభించెదన్
దనుజధ్వంసి రథంబు వేవేగ ముద్యద్వైరిముఖాగ్రమున్.

కృష్ణ—అర్జునా! చూడుము! నీవనినట్లే భీష్ముఁడెట్టు శౌర్యమూర్తి
యై ప్రకాశించుచున్నాఁడో నీయిచ్చవచ్చిన చోటునకు రథము
నడపెదను.

చ॥ గజిబిజిలేక యద్భుత యఖండిత శౌర్యము సత్త్వవీర్యముల్
భుజబలముం బొసఁగ్రపడ భూరిపరాక్రమశాలిభీష్మన
క్కనిమునఁ దాఁకి దైన్యకంపితులై నడతెంచు కల్యశం
భజకురురాజులచ్చెరువు పాటుభయంబును బొందఁజేయుమా.

(రథము నడుచును)

రంగము

ప్రవేశము శ్రీకృష్ణుడు భీష్ముఁడు అర్జునుఁడును.

కృష్ణ—అర్జునా!

ఉ॥ శాంతనవుండసత్త్వ బలసంతతయున్నద్భుత శౌర్యసాంద్రుఁ
డ్రాంత పరాక్రమస్ఫురణబాహుఁడు; సమజ్జ్వలశాతసాయకా

క్రాంతకరీటకర్మథిత కంపిత పతితమూర్తిఁ జేసియు
త్యాతరయంబుగం దరథంబుగతుల్ మెరయంబ్రదీప్తుఁడై

ఏమి అర్జునా! అట్లు తెల్లబోయి చూచుచున్నావా? నేచెప్పినదంతయు
వ్యర్థమాయెనా? ఓసైన్యాధ్యక్షులార! నావలువు లాకర్ణింపు
డు! ప్రాణములపై నాసలుగలవారందరు నింటికిఁ బొండు నేనొ
క్కఁడనే మీరందరను జేయవలసినపని జేసి, సంగ్రామసమా
ప్తిఁ గావింతును-నాప్రతిజ్ఞ నాలకింపుఁడు.

శా॥ గంగానందను గూల్చి; ద్రోణుని వధ్యంచేసి కౌరవ్య వీ
రాంగమ్ముల్ నురుమాడి తత్ప్రబలసైన్యంబెల్ల మాయించియు
త్తుంగాంతేయుల కెమ్మహీపలయుగ దుర్దాంతచంచద్భుజా
సంస్ఫూర్జిత చక్రిక్రియ విక్రమశ్రీసంహరోన్మత్తుఁడనై!

ఓసుదర్శనచక్రమా! రమ్ము!!

అర్జు—ఏమి వాసుదేవా! ఉగ్రమూర్తివైపోయి సుదర్శనము నాహ్వా
నించితివి? అశ్వత్థామ యుద్ధమున నాయుధము పట్టననివలికి
యిప్పుడిట్లొనరింప నగునా?

ఉ॥ కోపమునుపసంహరింపు యదుకుంజర పాండవకోటికెల్లనుం
దేవుడుగా వెనీవిటుల ధీరతఁబూనికిఁ దప్పవంబ్రతి
జ్ఞావరుఁడైన ధర్మసుతు శౌర్యము ధైర్యము బాహువీర్యముం
రూపతి పోకగాదె యనురూపమె నీకిది లోకరాయకా!

మరియును వాసుదేవా!

చ॥ ఇటుదగునయ్య కృష్ణ - శమియింపుము సాత్త్వికి, జనాపితవింకట
కటతేని నీదగునహాయతఁ గాంచసేనరూపుమా
పుట యావవేలనాకుఁబొల్లుగఁ జేయుటనీకుఁ బాడియే
కటకట నాపరాక్రమము గాసిగఁ జక్రముచేతనంటితే!

కృష్ణ—అర్జునా! రణారంభమున నాడినమాటలన్నియు నేమైనవి? ఏ
మైనను రణమునుమానుట నాయుద్దేశము కాదు!

అర్జు—వాసుదేవా! నాప్రార్థనమాలకింపుము!

ఉ॥ కయ్యము సేయ నేనని యకల్మషబుద్ధిఁ బ్రతిజ్ఞ చేసినీ
వియ్యెడఁదప్పితేని జగమేమనునించుక నీవు పోకలక్ష
డయ్యెటదప్పినావయిఁ గడంగిన భీష్ముని పాటుసూతురా
వయ్యా! రథంబుమీఁది కెటులాశ్రితకానము వీటఁబుత్తురే॥

కృష్ణ—అర్జునా! భీష్ముఁడు సామాన్యుఁడనుకొంటివా యేమి? లేక పి
తామహుఁడని గౌరవభావమున నూరకొనుచుంటివా?


అర్జు—యదుకులాగ్రణీ! ధనుర్విద్యా పారంగతుఁడగు పితామహునితో
నెట్లును సరి గాఁజాలను.

కృష్ణ—భీష్ముఁడు జీవించియున్నంతవఱకు మీకెట్లును విజయము లభిం
పదు యుధిష్ఠిరు నాతనికడను. కావున కార్యాలోచన మొనరింప
వలయును లేకున్న మటుకక్కఁడు. చూచితివా యుద్ధారం
భమైన మూడుదినములలో భీష్ముని శౌర్యాగ్ని కెందరింధనమై
భస్మీపోయినారో రమ్ము యుధిష్ఠిరుకడ కరుగుదము.

(శ్రీప్రహ్మమణి)







శ్రీకృష్ణరాయభారము



సప్తమాంకము

ప్రథమరంగము ప్రవేశము

ధర్మరాజాదులు భీష్ముఁడు కృష్ణుఁడు

భీష్మ—యుధిష్ఠిరా! రమ్ము! కూర్చుండుము నారాకకు హేతు వెయ్యది?

ధర్మ—పితామహా! ఏమని చెప్పువాఁడను? నీపరాక్రమానలమున మా సైన్యము భస్మీభూతమై పోవుచున్నది మాయందుఁ గృపఁగలిగినవాఁడవై విజయము లభించుసాధనము నెరిగింపవే?

భీష్మ—నేనుండగా మీకుజయము లభించుటకల్ల. ఐనను మీరందరు వచ్చి యడుగుచున్నందున నొకరహస్యము దెలిపెదనాకర్ణింపుము నేనుయుద్ధము చేయకుండుమార్గమిది పుట్టినప్పుడు లేక నడుమ దైవంబిచ్చిన పురుషత్వము గలవానితో నేనుకయ్య

ము చేయును అట్టివాఁడు శిఖండి అతని రథంబున నిడుకొని వచ్చి దిగ్భ్రమ నేనని సేయుచో నృను. అప్పుడు భార్గవరాష్ట్రిలను మీరు జయించుట సుకరమగును. మీకు సెలవు. పోయి రండు.

ధర్మ—పితామహా! అనుగ్రహింపుఁడు బడితిమి పోయివత్తుము సెలవిమ్ము

(నిష్క్రమణ)

ద్వితీయరంగము

ప్రవేశము: కృష్ణార్జునులు

అర్జు—బావా! పితామహుని సంగ్రామరంగమున నెదిరింపనాకుఁ జేయియాడకున్నది ఏమందువా?

ఉ॥ అక్కట తండ్రి లేని పసముననెమ్మెయిఁ బెంచిన తాతనిమ్మెయిం
దెక్కొనఁ గాదతండు నను దీర్ఘభుజాబలశౌర్యశాలియై
యిక్కడ సేనఁ జక్కడచినియుఁ జూతునకారణధర్మము
కట్టట కోర్వఁజాలుదును ధర్మజతమ్ములు ప్రూ కర్మతే.

కృష్ణ—అట్లయినచో నీసంగరమేల? వనభూముల ప్రశాంతాత్ములై చరించుట మేలగుఁగాదే

ఉ॥ క్రూరత కోర్చియించుకయు రోయక పైకొని యెల్లభంగులన్
వైరులఁ జంపి భూప్రజకు వర్ధనముంగలించి పాడిమైఁ

గోరరిగొంచు నద్వ్యయుఁ గోయొనర్చుట రాజధర్మ వి
స్తారముగాబలారికివచశ్రుతిసేయుట యప్రసిద్ధమే॥

అదియునుగాక మున్నే మని కల్కితివో ఒకసారి యోచింపుము రణరంగ
మున నిట్లొనరింతు నట్లొనరింతునని బీరములు పల్కలేదా?

చ॥ అని మొనవోర్తు భీష్మునని యాడిననీదగుప్రాజ్ఞలోకము
ల్లనువినియుండగా నిటుచలంబెడలం జనదెట్టులైనఁ జం
పన తగురాజధర్మపరిపాలన గాకిదకూరికర్మమే
నినువిధిపంచె కౌతనవ్వునిందెగటార్పఁగ వేయు నేటికిన్॥

అదియునుగాక అర్జునా!

ఉ॥ నీవొకరుండు దక్కఁగ నశింద్య వరాక్రమశాలిభీష్మునిం
జావఁగ నేయ నెవ్వఁడును జాలఁడు నీతలఁపెన్ని భంగులన్
దైవము చూపువోలెఁ దుదిబట్టను నెయ్యవ్విధమిట్టులుండగాఁ
ద్రోవఁగవచ్చునే యెటులుంద్రో యినఁ బోవదు మాచియుండుమీ

కావున ఒక్కటొనర్చుము భీష్మాచార్యుఁ డస్త్రసన్యాసమొన
ర్పవలె — మనకు విజయము లభింపవలె, మరొండు జరుగరాదు
కావున రణంబున కాయితుంటివు గమ్ము

అర్జు — బావా! కానిమ్ము నీ యాజ్ఞ చొప్పున భీష్ము నెదిరింతును విజయము
బుంగొంతును.

ద్వితీయరంగము

ప్రవేశము దుర్యోధనుడు కర్ణుడు కృపాచార్యుడు
మున్నగువారు

దుర్యో—ఆర్యులారా! పితామహుఁడు గతించినందున సైన్యవిభవము అంతయు నంతరించినది మనము సైన్యాధ్యక్షునిగ నొకరిని నిర్ణయింపవలయుఁగదా!

కం॥ సేనాపతిత్వమునకుఁ
బూని యొకఁడు నడుపకున్నఁ బోడవడఁగదె యా
సేనయు నిఁక కర్ణధార వి
హీనంబగు కలము జలధి నెడవిన భంగిన్

కర్ణ—రాజరాజ! ఎవనిని నిర్ణయింపవలయునో కౌరవులు సెప్పవలయునా? నీసేనానాథులెల్లరు శౌర్యసాహసపరాక్రమ విక్రమోపేతులు కారే?

సీ॥ అధికనీయోధులయందు సేనాపతి
త్వమునకుఁ జాలినవారుఁగలరె
యందరు నయవిక్రమాదిగుణంబుల
మాననీయులయట్టులైన నెల్ల
వారిముఖ్యులఁజేయ వచ్చునే యొక్కరుఁ
గైకొన్న మత్సరగ్రస్తబుద్ధి
నన్యులువిపరీతులై కలఁగకయుండు
వాఁడుగావలయు నెవ్వాఁడను దోఁచునుఁ

గీ॥ డనిపఁగాదన రాతండ యగ్గాఁడాధి
పత్యమునకు నాచార్యుండు బ్రాహ్మణుండు

బిధరణకోవిదుఁడు వయోవృద్ధుఁ డధిక
బలుఁడు శూరుఁడుగట్టుము కట్టవలెను!

దుర్యో — (ద్రోణునిగని నమస్కరించి) మహాత్మా! ద్రోణాచార్య!

ఉ॥ ప్రాయముకల్మినొక్కటన భవ్యధృతిన్ మహనీయశీలతన్
నాయకసంపదంబటు భుజావిభవంబున గార్యతంత్ర శి
క్షాయుతబుద్ధివృద్ధుఁడవుగా వెధరాసురవర్యమున్న గాం
గేయుఁడుతా కునెల్ల నెరిఁగింపఁడె నీదు మహానుభావమున్!

గాంగేయుని రణము మనకెంతయు సత్వము గల్గించినది ఈమహారణంబున
శాంతనవుని దరువాత సైన్యాధిపత్యమూని విజయము గల్గించు
టకు నీవు తక్క అన్యులెవ్వరును సమర్థులు కారు కాన నాయందుద
యయుంచి, సేనాధిపత్యము వహించి నాకానందముఁ గలిగించవే
డెదను.

ద్రోణా — రాజరాజ! నీవనునది కాదు జాలుదునా?

ఉ॥ వేదములందు దంగములందు నింతయుగానొకింత నేర్పు శౌ
ర్యాది గుణంబు లెందుఁగలనైనను నింతటివాఁడఁగాఁగన
త్యాదరవృత్తి మీరు విజయాశను గొని యూటఁజేసియాఁ
గాదనకిట్టు లొంటిఁదగఁ గౌరవనాథుని కోర్కెతీర్పగా!

అదియునంగాక

శా॥ భవ్యంబైన బలాధికత్వమున నంటూర్ణంల్గటుండున
స్వవ్యాకీర్ణ గజాదియై మెఱయుసైన్యశ్రేణిఁ బాలించి కా
రద్యోత్సాహముఁ బెంది మార్కొనిన వీరవ్రాతముం దాఁకించిన
దివ్యాస్త్రంబులఁ బాచి పాండవులదీప్తిన్ మాయఁ జేయించెదన్

దుర్యోధనా! భీష్ముని యనంతరము సకలసైన్యాధ్యక్షునిగఁ జేసినందు
లకే నెంతయు ముదంబందితిని ఏదైన వరము నిచ్చెదను కోరు
కొనుము.

దుర్యో—భారద్వాజ! గురువరేణ్యా!

క॥ వరమిచ్చితేనిఁ గోరెదఁ
బరమహితమధర్మపుత్త్రుఁ బాణములోడన్
దురమునఁబట్టి భుజాభీ
కర! కొనిరావలయు వత్సకాలంబునకున్.

ద్రోణా—ఆశ్చర్యమాశ్చర్యము ఏమిసుయోధన! ధర్మజునిగాని మ
రెవరినైనఁగాని వధించుమని కోరుకొనవలయును ఏమి? అతనిం
బట్టి తెచ్చినపిదప జయోపేతుఁడననిశ్చయించుకొని పాండవులకు
రాజ్యము నందర్థభాగ మొసంగుదువా?

దుర్యో—ఆచార్యోత్తమ! నాకొక్కతమకుఁ దెలుపకుండ నుండఁగల
వా? వినుఁడు

సీ॥ అధర్మసూనుఁ గయ్యంబునఁ జంపినఁ
గోపించి గాండీవి యురుబలంబు
నమయించుమనమోపి సర్వపాండవులను
జంపితిమేనిఁ బ్రచండచక్ర
ధారిఁ గౌరవకోటి దలవేటిరాజ్యంబు
గోవిందుఁడీకొన్న గొంతికయిన
గానయుధిష్ఠిరుఁ గాయంబునొంటక
తెచ్చిజూతంబాడు తెఱఁగొనర్చి

గీ॥ మగుడనడవికి నడిచినఁదగిలియతని
తోడఁదమ్ములుఁ బోనంతతోనయెల్ల
దొనఁగు మాలునప్రతిహాత దోర్విభూతిఁ
బెద్దకాలమునేలుదు పృథ్విమెల్ల!

ద్రోణా—(తనలో) ఔరా ... తము (ప్రకాశముగా)

సుయోధన! నీయభిప్రాయము తెల్లమైనది నామాట నాల
కింపుము

చ॥ నరుఁడడసాచ్చినని విను నాకది దుష్కరమే నొకండనే
సురగణమైన వైరిఁ గొని చూపఁగ జాలుదు వాఁడు లేనిచోఁ
దిరమయి పోరనిల్చిన యుధిష్ఠిరు ద్రౌపదిపుట్టినింటి వే
వురు వెరఁగంది మాడ నలువుంజలముం జెడఁ బట్టి తెచ్చెదన్॥

దుర్యో—నా జన్మ సాఫల్యముఁ గావించినది గురుప్రీతిన మెల్లెడలఁ జా
టింపుమని సేనాపతితో జెప్పుము

తృతీయాంకము

ప్రవేశము ధర్మరాజు అర్జునుఁడు

ధర్మ—చారులవలన ద్రోణాచార్యుని ప్రతిజ్ఞ నాలకించిన దాదిగ నాచి
త్తము ముత్తలపాటు చెందియున్నది అర్జునా!

ఆ॥ గురుని ప్రతిన వింటె వెరపు లావున
జేసిదీని బొంకుసేయుమయ్య
నెఱుఁగునతఁడు నిను నెకివెట్టిపలికిన
వాఁడుగాన చెప్పవలసెనీకు

కం॥ నాయున్నచోట నెప్పుడుఁ
బాయక కనుగలిగి నిలిచి భండనమునఁదగం
జేయంగవలయును నక్కురు
నామకు కోరిక ఫలంబునకు విముఖముగాన్

అర్జు—అన్నా! అధైర్యపడవలదు నేను ప్రాణముతోనుండగా ద్రో
ణాచార్యుఁడు కాదు, సగణస్థాణుఁడరుదెంచినను నిన్ను బంధింప
జాలరు

చ॥ అలవియెఱుంగ కిమ్మొయిదురాశఁ దలంచితిరిగాక ధార్తరా
ష్ట్రులు ప్రజగంబులుంగొని పసున్పుర ణంజను దెంచిలేనియుఁ
బలవదరాతి పుంజమదభంజన నీవఃభంగ దక్షనీ
యిల శకలంబులై చెనదెయింకదె వాఁ నింగిఁగూలదే

కావున అన్నా భయపడకుము నిన్నుపాసను తుదకు సమీపింపఁజాల
రు అదిగో రథనేమి ధ్వానములు మిన్నంటుచున్నవి వ్యూహా
సైనికులార! శత్రువుల నురుమాడుఁడు ద్రుపదనందనా! నీవు
గూడ భీతచేతస్కులై యున్నయన్నగారికడ నుండుము

ధర్మ—పార్థా! ద్రుపదనందనుఁడు నాకడనుండును సంశప్తకులు మ
నసైన్యముల జీల్చి, చెండాడుచున్నారు నీవేగి వారిగర్వము ఖ
ర్వమొనరించిరమ్ము

అర్జు—తమయాజ్ఞ బద్ధుఁడనై మెలఁగుదును. సెలవిండు

(నిష్క్రమించును)

చతుర్థరంగము

ప్రవేశము పాండవులుఁ అభిమన్యుఁడు

ధర్మ—అనుజులార! ద్రోణాచార్యుఁడు సైన్యాధిపత్యము వహించినదా
దిగ మనసైన్యమున ప్రతిష్ఠిత విక్రమంబునఁ జీల్చి చెండాడుచు

న్నాఁడు రణస్థలినందుఁ జూచినఁదానైయె వెలుగొందుచున్నాఁడు నేఁడాతఁడు బద్మవ్యూహమును బన్నినాడట అయ్యది మనకెల్లరకు దుర్భేద్యము-ఈచక్రవ్యూహ భేదోపాయము నెరింగియున్న యదుకులోత్తంసుఁడుగాని, యర్జునుఁడుగాని ఇంతవరకు రాలేరి, కర్తవ్య విమూఢుడనై యున్నాఁడను కర్తవ్యము నెరింగించి నా హృదయము నాక్రమించుకొనియున్న విషాదమును బోఁగొట్టఁడు—

భీము—పద్మవ్యూహ భేదమోపాయముత్సాహ శౌర్యోద్దీపితుండగుమన సుభద్రిని కొక్కనికేఁదెలియును

అభి—తండ్రులారా! నేనా భేదించు తెరంగెరింగి యుంటిఁగాని తిరిగివచ్చు విధానంబెరుంగను

ధర్మ—నాయనా! కిరీటనందన!

౹౹ తెరపిఁగొని నీవుసొచ్చినఁ
విరుఁదనచొచ్చెదము రిపులువెల్లగిలగ నం
దరమును మాఁదిమెంతయు
నురువట్టివనంబుదీని నొసఁగుముపుత్రా!

భీము—నాయనా! అభిమన్యు! వ్యూహమునఁబ్రవేశించు తెఁగొనర్చిన చో మదీయగదాద దండముతో శత్రువులఁ జదుకగొట్టుదును

అభి—నాయనా!

చ౹౹ వనుసని కీచకాంతక మనంబునద్రోణుఁడు మెచ్చఁజొచ్చి యమ్మెన్నఁగలగింపకిట్లు కాదు ముఖ్యుఁడు ధర్మసుతుండు గావించిన జతనంబునిష్ఫలము సేయఁదు నే నరుఁడుఁ సుభద్రియుం డననియునీఁగాంచి నంతసము దాఁ...తయురిప్పబుత్త్ర నే మఱియును

చ॥ ఇదిరొయొకచిన్నవాఁడదరి యొక్కఁడు మూఁకలగ్రిందు దోలెడుం
గదువులవెల్చుగోవకసిక్తై వడినంచు జనులోన తింపఁజే
సెదవిని మాకు ప్రీతివిఁసిల్లఁగఁ దండ్రియునంతసిల్ల బా
ల్ట్రిదుఁడగు కౌరవేంద్రునకు డెప్పరమయ్యెడు భంగిఁజేర్పదగ్

సహ—నాయనా! అభిమన్యుకుమారా! చతురుండగుగురుండు నీతండ్రి యర్జునుఁడు సంశప్తకులపై కేగుటఁజూచియే యిట్లొనర్చినాఁడు రణరంగమున నీవసమానశౌర్యపరాక్రమశాలివై వెలుఁగొందుదువుగాక! సంగ్రామమున శత్రుసేనలోకూడ మహాయోధులున్నారు జాగరూకుఁడవై మెలఁగవలయును సుమా!

గీ॥ బాలుఁడవునీవు కుంభజప్రముఖసైన్య
పతులుప్రౌఢులు పెక్కురఁబవరమునను
జొచ్చియొకఁగని నీచేతఁజచ్చువారు
గారు బహువిధసమర కౌశలసులవారు!

అభి—తండ్రులార! మీరుసన్నాశీర్వదించి యంపుఁడు విజయోపేతుడనై తిరిగివత్తును మీమనంబులు సంతోషాన్వితముగఁజేయుదును

ధర్మ—నాయనా! శత్రువులు నిశితబాణములచే నీకుఁజేటుకాఁ గల్గింతురు అటునిటు చూచుకొనుచుండ వలయును జుమా!

అభి—తండ్రులారా! రణరంగమున కరుగుదును సెలవిండు

అనుబంధము 5

ధర్మ—మాద్రీనందనులార! మీరునాకిట సాహాయ్యముగ నుండనక్కరలేదు. మీరు నురణంబునకుఁబోయి అభిమన్యునకుఁదోడ్పడుడు. నేను ద్రౌపదీ శిబిరమున కరిగెదను.

భీమ, నకుల, సహదేవ—చిత్తము!

(నిష్క్రమణ)

పంచమరంగము

ప్రవేశము ధర్మరాజు ద్రౌపది

ద్రౌపది— నాథా! నిరంతరమందహాస చంద్రికావికసితంబగు తమ మోము నేఁడేల విన్నదనము నొందియున్నది?

ధర్మ—సతీమణీ! యెట్టయెదుట దారుణమగు సంగ్రామము జరుగుచుండ చిత్తమునకు యెట్టులూరడవుకు? అదియుంగాక నేఁ డాచార్యుండు పన్నిన చక్రవ్యూహంబును భేదించు తెరగెరింగిన కృష్ణార్జునులిరువురును సంశప్తకులపైకేగి యుండుటచే నేను మన సౌభద్రునే రణరంగమున కంపమని వచ్చినది కుమారుఁడు సంగరరంగమున నెట్లున్నాడో తెలసికొన చిత్తముత్తలపడుచున్నది ఆచార్యుండు నన్నుబంధించి సుయోధనున కప్పగింతునని ఘోరప్రతినఁబూని యున్నాడు ఇన్ని మనఃఖేదవిషయము లుండ హృదయమునకు శాంతియెక్కడ? ఆనందమెక్కడిది?

ద్రౌపది—అకటా! మనపైనాపరమాత్మున కింకనుకరుణ జనింపదాయె. అయ్యో! హృదయమును శతధా వ్రయ్యలుచేయునట్టి యిడుమలఁ గుడుచుచుంటిమి యెన్నఁడికష్టములకు విమోచనమొదవునోగదా?

సేవ—దేవా! జయముజయము రణవిశేషము లందెలుపుటకు శాకోలుం. సుందరకుండరుదెంచినాఁడు—

ధర్మ—వెంటనే లోనప్రవేశపెట్టుము

సుంద—యుధిష్ఠిర మహారాజ! జయము జయము!

ధర్మ—సుందరకా! సంగ్రామాంతమును కుమారుఁడభిమన్యుని వృత్తాంతమును నెరుంగ నాచిత్తము తత్తరపడుచున్నది

సప్తమాంకము

సుంద — ప్రభూ! అభిమన్యుకుమారుఁ డనన్యసాధ్యంబగు శౌర్యముగ్గరముం జూపి రౌద్రరసోల్లసితమూర్తియై మహార్ణవంబునందు జరుగు మందరనగంబు వలె కాననమును దహించుమహాగ్నికరణిఁ శత్రుసైన్యంబుం జీల్చి చెండాడసాగె — ధనుష్టంకారములచే దిశలు మారుమ్రోగ రథంబులు విరుచుచు, చోదకులం గూల్చుచు, అశ్వికుల వివిధ నారాచంబుల విగతాసులం జేయుచు ధనువులం దునుముచు చీకాకుపరుప, కృపాచార్య, కర్ణాశ్వత్థామ, శల్య, సౌబల, వృషసేనాదు లొక్కుమ్మడి నభిమన్యుకుమారు నెదుర్కొనిరి

ధర్మ — తరువాత నేమిజరిగినది?

సుంద — తరువాత నో ప్రభూ! సౌభద్రుండు రెట్టించిన ధైర్యోత్సాహంబులతో ప్రచండభాస్కరునివలె వెలుగొందుచు మహాయోధుల నెల్లరికి నావేదనగల్గించు తీవ్రశరంబులం బ్రయోగించుచు నంగరాజును నొప్పించి శల్యుఁ మూర్ఛాగతునొనర్చి పదిబాణంబుల దన్ను నొప్పించిన శల్యసోదరుని తననిశితభల్లంబుచే కృతాంతుమందిరమున కతిథిగాఁ బంపి యెల్లెడలం దానయై, పార్థుని యుద్ధకౌశలము స్ఫురింపఁజేయ, ద్రోణాచార్యుండును తదితరులును సంభ్రమాశ్చర్యాన్విత స్వాంతులైరి. అంత.

గీ॥ తని కృతవర్మ కృపకర్ణశల్యముఖ్యు
లైనయోధులు పెక్కండ్రు రథులదిశల
బొదివియతనికరంబునఁ బొలుచుచక్రి
మలఁతి తునియలుగా సేసి రాగ్రహమున

ధర్మ — అయ్యయో! యెంతపని జరిగినది — తరువాత

సుంద — మహారాజా! అప్పుడు దుశ్శాసనుడు కుమారు నెదుర్కొనె —

అభిమన్యుకుమారుఁడు కాదంబరీమూర్తియై, దుశ్శాసను నుద్దేశించి
ఓరీ తులువా!

చ॥ అనఘుని ధర్మనందనుని నా సభనమ్మియు నీవు నొవ్వఁ బ
ల్కిన ఫలమిందె చేసెదఁ బలింపక యుంచక నీవు నిల్వుమీ
నిను లఘుచిత్తుఁ గ్రూరుని నీతుమదాంధునిఁ ద్రుంచి నన్నుఁ బెం
చిన గురువంశచంద్రులకుఁ జిత్త మెలర్ప ఋణంబుఁ దీర్చెదన్

ధర్మ— సెభాసు! తగినమాటయాడితివి కుమారా!

సుంద— అంతకుమారుఁ డతినిశితంబులగు బాణములచే నొప్పించ దుశ్శాసనుండు మూర్ఛాగతుం డయ్యె. పిదప భీమ నకుల సహదేవుల సహాయ శౌర్యపరాక్రమవిక్రమంబున పద్మవ్యూహమును జొచ్చునంతలో సింధురాజరుదెంచి పలువురనాపె. భీమ నకుల సహదేవు లేకారణ బునో నాతనిజయించిపోఁజాలరైరి.

ధర్మ— విరథుండై యభిమన్యుకుమారుఁ డే మొనర్చెనో తెలుపుము.

సుంద— అశ్వత్థామాదులు తనపై కెరఁ దెంచుట యభిమన్యుండు చూచి

క॥ గదఁ గొని యశ్వత్థామం
గదియుఁడు దంభోళి కొదమకైవడి మెఱుఁగుల్
వొదలించుదానిఁ గనికడు
బెదరియతఁడు రథముడిగ్గి పిఱిఁదికిఁ జనియెన్॥

అప్పుడందగును

గీ॥ మహితలావణ్యమున సుకుమారమైన
యంగమును పూర్ణచంద్రనిభాననంబు
గ్రొత్తవెంపుగ నెంతయుఁ దామరుమిగిలి
చెన్నుఁదలకట్టునయిపడి యున్నజూచి॥

అంతఁ బదుగురు నొక్కుమ్మడి కుమారుని దాఁకిరి, ఇంతవరకే నేను చూచివచ్చితి ప్రభూ!

కర్ణ—అక్కటా! సౌభద్ర! నిన్ను నిరంపి నిక్కముగా వంచితుండ నైతిని

[తెరలో—ఓ కౌరవ సేనానులార! బాలునొక్కని పంతరము గలసి వధించుట న్యాయమా!]

ధర్మ—హా! అభిమన్యుకుమార! (మూర్ఛితుండగును లేచి) అహో! నేనెంత దురదృష్టవంతుడను? యెంతఅవివేకిని? అహా! కార్యమూర్తి!

మ॥ గురుశారద్వత ముఖ్యయోధవరసంగుప్తంబు నిర్భేద్యము
ద్ధుర మాసైన్యము దాఁజొచ్చి నను ధీరుం జేయఁగా బూని యు
క్కురుఁడుగ్ర గోవులలోను జొచ్చుబలుసింగంబో కొక్కనావట్లు సొ
చ్చి రయుంచారనేక వీరశిరముల్ చెండాడ నుద్దండుఁడై!

అయ్యయో! సంశప్తకుల గర్వమడంచి యర్జునుఁడువచ్చి—

గీ॥ కొడుకుఁ బొడఁగన నర్జునుఁ డడిగెనేని
వానితోనింక నేమనువాఁడ హారికి
నతనిగారాబు చెలియలి కధికదుఃఖ
మేన చేసితి నగవంగ నేమిగలదు?

అదియునుగాక

ఉ॥ వాసవునంత వానికిని వచ్చిన యాపద దీర్పఁగాలకే
యానుపులట్టిబల్పగ అన్నైనను వ్రేల్మిడుఁద్రుంచునాజి న
వ్యాసవియాత్మజుండు సగవారలచే హతుఁడై వదుర్గళం
జేసియులంతఁ జేడ్పడఁగఁజేసె విధాత్రుని నేమిసెప్పుదున్!

అదియునుగాక—

చ॥ కొడుకువధించి రన్నఁ గురుకోటిని నట్టనయల్లి రూపుమా
పెను గడంగి [illegible] మునార్పఁగా [illegible]

పుడమిఁ ధనంబు నాకము విభూతియుఁ జేరిన యేని నల్లన
న్నాదు నభిమన్యు నెమ్మొగము వేయగుపాలును బోలనేర్చునే!

అయ్యయ్యో! అర్జున మొగ మెన్నఁడు చూచువాఁడ? అక్కటా! సౌభద్రా! నిన్నుఁ దలచుకొన్నంతనే హృదయము నంత విచారాక్రాంతమగుచున్నది

గీ॥ వానితోడిద లోకమ్మొగోన్న బోవ
నైతిఁబోఁగన్న పుత్రశోకాతురత్వ
మున నితాంతవివర్తితిఁబొందుచుండెఁ
జూడకుండెడువాఁడ నర్జునమొగంబు.

సుందరకా! ఏవీ బాణత్రాసి [illegible] ఏపునాంబొనర్పఁబోయెద—,

సుంద—ప్రభూ! అదిగో దేవదత్త పాంచజన్య శంఖనాదము వినంబడుచున్నది శ్రీకృష్ణార్జునులు సన్నిహితులై వచ్చుచున్నట్లు తోఁచుచున్నది

(శ్రీకృష్ణార్జునులు ప్రవేశింతురు)

అర్జు—బావా! వాసుదేవా! విజయగర్వోపేతులమై యరుదెంచినమనకిచ్చో దుర్నిమిత్తములు బొడకట్టుచున్నవేలొ?

క॥ సైనికులున్నన్ను గనుఁగొన
యాననములు వాంచితోలఁగెయ్యగెదరది యే
మో నేఁడు కణువీణా
గానస్వరములును వీటఁగనఁగన్న కృష్ణా!

ఆ॥ అలరుమొగముతో నభిమన్యుఁ డేలొకో
యెదురు రాడు నాకు నెట్టిదాక్షి

చెవులు సోకనోర్వక నేవచ్చి కలంచిన
భంగిఁదప్పించికొనఁ దొడంగినాఁడను!

కృష్ణ—కిరీటీ! లేనిపోనియును గాదుకదా? ఇదిద్వారపది శిబిరము. ఓరీ సేవకా!

సేవ—(ప్రవేశించి) దేవా!

ధర్మ—హా సకలలోకైక సమ్మోహన మూర్తీ, అభిమన్యుకుమార!

అర్జు—(ప్రవేశించి) అగ్రజా! అభిమన్యునామ మనుచుంటివి అభిమన్యుఁడు కానరాఁడాయె

క॥ ధనురాచార్యుండగుచుఁ
న్నిన ధర్మవ్యాహారములు నేర్చిన దోసమం
చనుమా సింహకిశోరము
మగరుగదా మీ ... కుమారుడి ప్రాపర॥

ధర్మ—అర్జునా! అవివేకిని—పాపిని—అయ్యయ్యో!

అర్జు—అక్కటా! యెంతపని జరిగినది?

ఉ॥ అమ్మెన్ననోచ్చి ... పినంతియకాని యిమ్ముల(ం)
గ్రిమ్మరుభంగి ... విపినరుంగ దుర్విఁ బ్రా
వమ్మునఁబోయి ... జొచ్చి యోధబృం
దమ్ములచేఁ ద్రిమ్మరుఁడుగ ... రుపీకలు నుగ్గుముట్టినన్

ధర్మ—అనుపమాన తేజోరాశియగు సౌభద్రుని రణంబునకంపిన దుర్మతిని నేనే! ఈదుఃఖాగ్ని నన్నాపాదమస్తకము దహించుచున్నది!

అర్జు—కటకటా! కుమారా!

సీ॥ హంసతూలికపాన్పు సందుఁబొందెడు మేను
కఠినంపునేలతోఁ గదిసె నేఁడు

గోడుగలసీడపై నదరఁజెన్నగు మోము
పోరిఁబర్వ పెందూళిబ్రుంగె నేఁడు
లలనలు లీలమైఁగొలువ నుండెడి భోగి
వరశరులతో నున్నవాఁడు నేఁడు
నానాజనములకు నాథుఁడై శోభిల్లు
దారయానాథత్వంబుఁ బొరసె నేఁడు
గీ॥ వినయరతుఁడు హృదయవిదుఁడు సుభద్ర గా
రాబుపట్టి మగల రాజమాన
తనుఁడు దివిజరాజమనుమఁడు నా చెలి
కాఁడు ముద్దులాఁడు లేఁడు నేఁడు
ఉ॥ అక్కట మందభాగ్యునకు నర్జితనూభవ మంత్ర మెవ్విధిన్
దక్కవి ఘాతనిర్దయుఁడొ డంబడు నే కడు పిలివస్తువుల్
పెక్కుదినంబులుగ నరిబృందము చిల్చినఁ బోలుబంట నై
యక్కడ కేల పోయితి మహాగుణభూషణుఁ గోలుపోయితిన్!

అన్నా! యుధిష్ఠిరా!
ఉ॥ పావని సేరియుండఁడొ కాపార్థుఁడ చ్చుట వేఁడె రయిందుమై
బోవఁగఁ బంచితే ద్రుపదుఁ బోరికి నాల్కకు రాకతెక్కెనా
భూవరతన్య నాథుఁ డెటవో యెనొ డప్పరమై నీ గమం
గావఁగ రాక తెక్కెనొ తెగంగతె మేమి సుభద్రపట్టికిన్.

కృష్ణ—అర్జునా! దుఃఖింపకుము, ఊఁటఁ జెందుము నా మేనల్లుఁ
డగుట నభిమన్యుమరణము నాకును చింతఁ గల్గింపక పోలేదు
జననమరణములు జీవులకు సహజములని యెఱుంగవా కో,
ఉ॥ ఇటువగునయ్యె శూరులకు సెల్లను బోకడ యిట్లగాదె యే
మిటికి నలందరన్ మొనలు మేకొని యాయుధజీవనంబు శూ

దుటకు నెఱుంగ నా రిపుల ద్రుంచి యశంబిలఁ బెంచి పుత్త్రుఁడా
క్కటి దివిమారకన్ లో(కియ కు తాదియుప్రియ మేతలంపగా!

గీ॥ ఎఱుఁగవలయు దాని నెఱిఁగి కోపించఁదగు
నట్టి నీకు వగవ గనఁగు నె పార్థ
నీదు వంద సూచి నీ వారలందరు
దీను లైరి వీరిఁ దేర్పవలదె?

అర్జు—అన్నా! అభిమన్యుకుమారుఁడు సంగరరంగమున నెట్లు మరణించెనో తెలిపి నా హృదయ పోరాటము నొకింత యుపశమింపఁజేయుము

చ॥ అలవుఁ జలంబు శౌర్యమును నస్త్ర మహాస్త్రముఁ గల్గు వీందరుం
గలుగఁగ నెట్లు నచ్చు బలమున్నరు చేయిసంబ్రిచండదో
ర్బల విధవాభిరాముఁడు సుభద్రసుతుండిది యెన్నిభంగులం
దలఁచిన బోలదే మిటికి తంబు నామనమిట్లులయ్యెనో.

ధర్మ—మధ్యందిత మార్తాండుని పండమున రణరంగమునఁ బ్రకాశించెనని సుందరకుఁడు చెప్పినాఁడు సింధుపతి భీమనకుల సహదేవులఁ బానొక్కఁడు నభిమన్యునితోఁ బోకుండ నిరోధించెనట అతఁడే కుమారుని మరణమునకు బాధ్యుఁడని తెలియనైనది.

అర్జు—ఏమీ? సైంధవుఁడే కుమారుని మృతికిఁ గారణభూతుఁ డయ్యెనా అరరే! సైంధవాధమ! ఎంత పనిచేసితివిరా? అగ్రజా! కృష్ణ!

ఉ॥ వినుఁడీ నాదు ప్రతిజ్ఞ నీవు సఖులలోకవ్యావాధుల్గా సింధురా
జాఁ వశ్యంబును నిల్పి చంపుదు భయస్థుండై నినుం జొచ్చినన్
వనజాత్ముల్ శరణంబు వేడినను గర్వాందేదినన్నుందగం
గసినంబోరు దొరంగిపోయిన నెఱుంగంగాని సత్యవ్రతా!

అదియునుంగాక

చ॥ అనిమిష దైత్య కింపురుషు లాదిగ నెవ్వరు వచ్చి కాచినం
దునుమాడు నెల్లి సైంధవుని దాయ జమిత్రుడు గ్రుంకకుండుచు
న్ననరవరేణ్య యుత్తరంగు నాకొకరీవంగ రాకయున్న నే
ననలము సొచ్చువాడ నృపులందరు జూడగ గాండివయుల్॥

కృష్ణ—అర్జునా! ఇట్లు ప్రతిజ్ఞ చేయవచ్చునా? ఈప్రతిజ్ఞ విని నీవు రణము నిరంతరము గోరు దుర్యోధనాదులు సైంధవుని నిగూఢ ప్రదేశమున దాచరా? కానిమ్ము ప్రతిజ్ఞ చెల్లించుకొందువుగాని లెమ్ము.

అర్జు—వాసుదేవా! ఎన్ని చేసిననేమి? సౌభద్రుడింక నాకు గనబడడుగదా!

కృష్ణ—అక్కటా! అర్జునా! మరల విచారమా? రమ్ము! విచారసాగరనిమగ్నయైయుండు సుభద్రి నూరడింతము రమ్ము.

(నిష్క్రమింతురు)

షష్ఠరంగము

ప్రవేశము సైంధవుడు దుర్యోధనుడు

సైంధ—దుర్యోధన! అర్జునుడొనర్చిన ప్రతిజ్ఞ వింటివిగదా! సంగరమున ఇరుకతులవారును యుద్ధమొనరించిరిగదా! అట్టియెడ నాపై నాతడు పంతమూను టేటి న్యాయము!

సప్తమాంకము

ఉ॥ ఏనొకరుండనే తనకు నన్గానరించితి నేలనాథయిం
బూనినవాఁడు ఫల్గునుఁడు పోరవధింతుఁగ నట్టిపాడియీ
కే నెటులంతయుంబు నకపేక్షింనాకొట యేనిపోయెదన్
వ్వానిఁబ్రజ్ఞ కన్గొన్నవారె సురాసురసిద్ధసాధ్యులున్

దుర్యో—సైంధవా! ఏలనిట్లు లనవసరముగా భీతచిత్తుఁడ వయ్యెదవు?

మ॥ మనుజీవిస్ఫూర్తి విక్రమాద్యులని యమ్మున్గొందరన్ దాఁకి వెం
బును హార్దిక్యబలంబు సౌబలుఁ డెపుడున్ జేవయున్ సోమద
త్తుని ధైర్యంబును శౌర్యముం గలుమహాదోర్దర్పమున్ గూడ నే
న్ననవీక్షింగుఁ జూడుమిమ్ము మగలు న్వేయేల నిన్మెత్తురే.

సైంధ— నీవు ధైర్యము కలిగింపుము మాటలాడినను నాచిత్తమునకు శాంతి
చేకూరకున్నది

దుర్యో— ద్రోణాచార్యుండు పాండవపక్షపాతియై సంగ్రామమునందు మెల్లం
గన నడచుటచే ప్రమాదము కలుగుచున్నది హో! ఎవఁడురా!

సేవ—చిత్తము దేవా! ఏమియాజ్ఞ?

(ద్రోణాచార్యుఁడు ప్రవేశించును)

దుర్యో—ఆచార్యోత్తమ! ఆయ్యాసనం బలంకరింపుఁడు

ద్రోణా—ఏమి రాజరాజ! నీవదనమాకలము విషాద జలధరావృతమై
యున్నది?

దుర్యో—ఆచార్యా! ఏమని చెప్పుదును?

చ॥ నినునవలీలఁ దాటి ప్రజ నేలకుఁ దెచ్చుచున్న యు
గ్రునిఁ దలయెత్తియైన కటుసూడవు పాండవపక్షపాతివై
మనమున గాన నెప్పుడును గాదనఁగన్ వెలుంగు కామ్యవై
యుని! యొసంగవచ్చినదులూరటగా వరమిచ్చినాఁడవ

కిరీటి ప్రతిన నాలకించి సింధునాథుఁడు భయకంపితుఁడై యున్నవాఁడు.

గీ. సైంధవుని కడ్డమున్న రాజన్యవజంబు
పార్థురాకకు వెలవెలఁబారఁ జొచ్చె
నార్తిఁ బలుకు నామాటల కలుగకకట
చావకుండఁగ నాత్మఁ గావవయ్య

ద్రోణా—సుయోధన! నేను వృద్ధుడనై యుండుటచే కదనరంగమున శీఘ్రగామినై శత్రుసేనల నురుమాడజాలను గాండీవియు నీవును తుల్యవయోవర్తనులు కావున నాతనిపై నీవే రణమొనర్పవగుట యుక్తము

దుర్యో—ఆచార్యవరేణ్యా! వినుకనొండటుఁడు

చ॥ వరుఁగృశవస్త్రగర్భి యుఁసీదవర పరికరంబునోర్చి చే
ర్చిన సురనేపథ్యము నుం సేనయు నింద్రుఁడునైనఁ దాఁక నే
ర్చునెయది కార్యతంత్రముగఁ జూచితతని యేనిభ వహ్ని యోగమున్
గొని కొని చేసెదన్ యశముఁ గోల్పడకుండఁగఁ జూడుమెమ్మెయిన్

ద్రోణ—రాజరాజ! అభేద్యము నొంటఁబోవుకుము అసమాన మహిమోపేతమగు కవచమొందెచ్చెద దానిందరించితేని అర్జునుఁడుగాని శ్రీకృష్ణుడుగాని నిన్నేమి నుఁ జేయఁజాలరు రమ్ము అదిగో రథనేమిధ్వానములు

(నిష్క్రమించును)

సప్తమరంగము

ప్రవేశము శ్రీకృష్ణార్జునులు

అర్జు—బావా! గోవిందా! ఏమిది? అహస్కరుఁ డస్తమించుచున్నాఁడు సైంధవుఁడు కానరాఁడు కర్తవ్యము నుపదేశింపవేడెదను.

కృష్ణ—అర్జునా! సూర్యాస్తమయమగునంత దనుక సింధురాజుఁ డీవలకు రాఁడు.

గీ॥ చక్రజాలము పెనఁగఁ జనఁ దింక నుడుప
శ్చిమధరాధరంబు సేఁబోయె
దీనికొక్క యుపాయమేను గల్పించెద
దానఁజేసి కాని దాయవడఁడు.

మత్సుదర్శన చక్రంబుచే భాస్కరబింబమును గప్పివైచెదను. అప్పుడాతడు నిర్భయముగ నీవలికి రాఁగలడు. (చక్రముచే సూర్యునిగప్పును) కిరీటీ! త్వరపడుము సూర్యుఁడు పశ్చిమాంబుధిఁ గ్రుంకినాడని సైంధవుఁ డానంద కందళితహృదయారవిందుఁడై యావలికివచ్చినాఁడాతనిం దెగటార్చుము.

అర్జు—బావా! చూచితిని. ఇదే యాతనిశిరముఁ ద్రెళ్ళవేయుదును. (వధించును)

శ్రీకృ—పార్థా! ఆతనిశిరము నల్లే క్రిందబడకుండ నుంచుము [శిరము పోఁగొట్టి] అర్జునా! భాస్కరుఁ డస్తమించెనని యానందమున నుప్పొంగి యావలికివచ్చిన సైంధవుని దునుమాటచేఁ బాండవులు కుపితులైనారు.

అర్జు—

గీ॥ దనుజవైరి! కొంతతడవింక నిలువంగ
వలయు సింధురాజుతల నధముని
నెచటవైచువాఁడ నేమిటికివ్విధ
మాచరింపవలసెనని నతఁడు?

శ్రీకృ—అట్లయిన నాలకింపుము సింధుదేశాధినాధుడగు వృద్ధక్షత్రో పకు తపోవిశేషంబున నీజయద్రథుఁడు జన్మించినపు డశరీరవాణి వీనిశిరస్సు కదనరంగమునఁ బ్రుంతబడునని చెప్పె. అంతనాతడు ఎవరు నాకుమారుని శిరస్సును ద్రెళ్ళవేయుదురో వారిశిరస్సు నూరుముక్కలగుఁగాక యని శపించె గావున క్రిందబడనీయక ఆశిరస్సును శమంతపంచకసమీపమునఁ దపంబు సల్పుచున్న వృద్ధక్షత్రుని తొడపైబడునట్లు చేయుము. ఈకార్యము సఫలమగుటకు పాశుపతాస్త్రమునే ప్రయోగించుము.

అర్జు—అటులేచేయుదును. (పాశుపతాస్త్రము ప్రయోగించును)

తెరలో

ఆశ్చర్యము! ఆశ్చర్యము! శమంతపంచక సమీపమున తపోనియుక్తుండైయున్న వృద్ధక్షత్రుని దోసిలిని సింధుపతి శిరస్సుపడఁగా నాతడు క్రిందకుఁ ద్రోసివేసె వెంటనే ఆశిరస్సు శతశకలములైనది.

శ్రీకృ—అర్జునా! రమ్ము ధర్మజునికడకరుగుదము.

అష్టమరంగము

(ప్రవేశము దుర్యోధనుఁడు.

దుర్యో—అక్కటా! సంగ్రామవిధానము నాకత్యధికవ్యాకులముఁ గలిగించుచున్నది.

ఉ॥ ద్రోణుఁడు కర్ణుడుం గృపుఁడు ద్రోణసుతుండును నేలవానికీ
ర్వాణులకైనసుం జెనయవచ్చునె యెవ్వరునాజిఁ గౌరవ
ప్రాణవరాయణత్వమున దర్పముసూపఁగలేమి దెల్లపు
తౌణపరాక్రముండయిన క్రీడితె నిక్కపుటక్కవచ్చినన్,

(ద్రోణుఁడు ప్రవేశించును

ద్రోణ—దుర్యోధనా! నన్నుఁ బిలువనంపిన కార్యమేది?

దుర్యో—ఆచార్యవరేణ్యా!

సీ. ఖల్లిదుఁడగు భీష్ముఁబడద్రైచి సోదర
వర్గంబు దాను వనగ్గళముగఁ
గ్రాలెడునేఁడిశిఖండి యింతకుమున్న
ప్రాలెస నేఁడక్షౌహిణులు క్రీటి
చెల సైంధవపాటు సెప్ప జిట్టులు నాకు
బూనియే తెంచి కాంభోజవిభుఁడు
జలసంధుఁడును సుదర్శనుఁడును లోనుగాఁ
గలుగు భూపతులు పెక్కండ్రు నేఁడు

గీ॥ గలసఁ గూలిరి వీరలోకంబరైనఁ
నొండెఁ జాలబలమున పాండవులను
దండ్రిగై తెగఁ జూదిననొండెఁగాక
మెట్లువాయే నాకిందరరుణము చెపుడు।

అట్లయినఁగాక

కం॥ వరుఁడనుగు బంటుగావున
బోఁగొన జారవీవు సూతపుత్రుఁడొకఁడమా
త్రర మా ర్కొనియెడు నతనికి
వెరవున గరతలును వేవు వీరుండగుట౯.

ద్రోణా—ఓయీ సుయోధన! నన్నిట్లు నిష్ఠురాలాపము లాడుటకే నా కబురంపినది? నీవు చేయు నవెల్ల యన్యాయకార్యములు గదా! నీకు విజయము కలుగునని యాశించుట యవివేకకార్యముగదా!

చ॥ ననమది దూఁటువోవు వచనంబుల నేటికి నిట్లు నొంచన
జ్ఞుముని జయింపరామిపలు చోటులఁ జెప్పన దేవకోటికి
నమునివిజిత్వ భీష్ముఁ బ్రదాంబున నాతఁడు సంగ్రామవుల్
మువరనిలోఁచిరాదు నభిమానము గాచుటకై పెనంగెదన్.

అప్పుడు నీకుసాహాయ్యము సేయఁబూనుట వారిదోషము

ఉ॥ అన్నివిధంబులం బరిచినైనను నక్కుటికంబు లేకపా
రిన్నిరిమావితానలఁ బరింపఁగ బంచినఁ బోయివచ్చియు
య్యన్నయుఁ దమ్ములుండదరుఁ నయ్యనగంబిలవేఁడి కానికీ
ట్లున్నరు వారికిన్ రొక్కమునట కొర్చిరి నేనొకబ్రాహ్మణుండ నే?

కాన ధైర్యశాలివై సంగ్రామముఁ జేయుటయే కర్తవ్యము మనసేన
లఁ జీకాకుపరచుచున్న యీపాంచాలుర వధింపక విడువను!
ఇది యేనాశపథము

క॥ కావున మనసైన్యంబుల
నేవసెడక సంగరంబు సేయఁ నటులఁగా
నీవుత్సహించి కాబా
హావిభవముసూపు శక్తి కన్నరూపముగాఁగా.

నవమాంగము

(శ్రీకృష్ణుడు భీమార్జున నకులసహదేవులు)

కృష్ణు—అర్జునా! కర్తవ్య మూహింపఁ జాలకున్నాను ఆచార్యుండు మధ్యందిన మార్తాండుని చందమున వెలుంగుచున్నాఁడు ఏమి చేయుదము?

చ॥ అనిమొనఁ దేవదానవులకైనను గెల్వనశక్యమిమ్మహా
త్మునిని లోకమందు సెప్పదసుతుఁడ హతుఁడయ్యెననంగ విన్నయం
తనయితఁడాయుధంబు దిగఁద్రావియు చేష్టలఁబొందునప్పుడీ
తనిఁబరిమార్చవచ్చు నిది తప్పనుపాయముఁగల్గ దెమ్మెయిన్!

అర్జు—అచ్యుతా! దుర్నిరీక్ష తేజుండై వెలుంగుచున్న యాచార్యుం దస్త్రసన్యాసమొనర్చుటకు నీవు తెలిపిన యుపాయము దక్క మరొండు లేదని యెరుంగుదును గాని సేనాచార్యుని కొడంబడ జాలను—

కృష్ణ—కలయుపాయంబుం దెలిపితిఁగాని నిన్ను సత్యము బలుకుమంటి నా? నీవాడెదవో మరిఎవరిచేనైన ననిపింతువో ఆలోచింపుము లేనిచో ఆచార్యుని శౌర్యాగ్ని కీలఁబాలై మనమందరమును యమునిమందిరమున కతిథులము కావలసినదే.

భీమ—బావా! గోవిందా! ఎవరిని బ్రతిమాలనక్కర లేదు నేను చెప్పె దను ఏమనిచెప్పవలయునో ఆజ్ఞాపింపుము.

కృష్ణ—భీమసేన, అశ్వత్థామ యను ఏనుఁగు రణంబున చనిపోయిన విషయ మీవెఱుంగుదువుగదా! కావున అశ్వత్థామ చచ్చెనని యెలుఁగెత్తి పలుకుము, అంతియచాలు?

భీమ—ఇదే పోయివత్తును!

[పోయి తిరిగివచ్చి]

బావా! గోవిందా! నీవుచెప్పినట్లె అంటినిగాని ఆచార్యుండు విశ్వసింపక, మరి తకోపోద్రిక్తుఁడై పంచాలుర వధింపసాగె నావలుకుల యెడ నాచార్యునకు లక్ష్యము లేదు సత్యవాక్పరిపాలన దక్షుం డని పేరుపొందిన యుధిష్ఠిరుఁడే యీ మాటల నాడియుండినచో దప్పక గురుండస్త్రసన్యాస మొనర్చి యుండును.

[ధర్మరాజు ప్రవేశించును]

కృష్ణ—ధర్మరాజా! నీరాకకు వేచియున్నారము ద్రోణాచార్యుండెట్లు మనసేనల నేఁడురుమాపుచున్నాడో చూచితివా?

గీ॥ అదరిపోయెదివనముఁ బరాహ్ణమునను
ద్రోణుఁడసిసేసి నట్లయిక ద్రుంగిపోక
యుండ నేర్తురె యిక్కడి యోధులెవ్వ
రైన వినుమని తిగాదు సత్యమ్మునుమ్ము॥

ఇందుల కొక్కటే యుపాయము! ఆచార్యుం డస్త్రసన్యాస మొనరింప వలె మనకు విజయము గలుగవలె నంతకుమించి చేయునది లేదు కావున_

కం॥ మము నీతఁ డొప్పింపక
సముచితముగఁ గాదికొను మసత్యవచనదో
షము లేదు ప్రాణరక్షణ
సమయంబున నతని కొడుకు చచ్చెననుమదీ।

ధర్మ—కృష్ణా! ఇంతకాలము సూనృతవాక్య ఖ్యాతిగాంచి యిప్పుడు కార్యలబ్ధికై యట్టింటి నేని గురుని మనఃప్రాణములు నిలుచునా? ఆతఁ డాకవేళ ప్రాణములఁ బాసినేని సంభవించు బ్రాహ్మణహత్యాపాతకము భరింపఁగలనా? నాకు రాజ్యము వలదు ఈ రక్తపాతము నేను చూడఁజాలకున్నాఁడను. కాననములందు తపోనిష్ఠనుండి, మహాత్ములగు ఋషీశ్వరుల సేవఁజేయుటయే పరమోత్తమము.

కృష్ణ_రాజ్యకాంక్ష లేనప్పు డీరణ మెందులకు? మొదటనే సోదర సమేతుఁడవై యరణ్యవాస మొనరింపఁ బోలేకపోయితివా? ఇంతమంది సైనికులు నీకొరకు రణ మొనర్చి ప్రాణత్యాగముఁ జేయనేల? ఇది ధర్మముకో.

ధర్మ—బావా! ఏమైనను అసత్యమాడుటకే నంగీకరింపఁజాలను సత్యమే జయము, సత్యమే శుభము సని యెల్లరు పలుకుచుండుటనాలకింపవే? సత్యముకొఱకే గాదే యేను ద్వాదశవర్షములు కానన భూములఁ జరించితిని! వలయుచో ఆచార్యుని నేను ప్రార్థింతును

కృష్ణ—శాంతించుట కితఁడు పితామహుఁ డనుకొంటివా!

ధర్మ—కాను దేవా! ఏమైనను సరే నేనసత్య మాడఁజాలను.

తెరలో

ఓరీ! అనృతలాపీ! వాయుపుత్రా! నిన్నింక సైరింపను—

కృష్ణ—ఓహో! క్రోధోన్మత్తుండై గురుండా భీమసేనుని వధించును పరిమాదము! ధర్మజా! త్వరపడుము!

ధర్మ—అయ్యయో! కృష్ణా! ఇదంతయు నీకల్పనమే.

కృష్ణ—యుధిష్ఠిరా! ప్రాణవిత్తమానభంగములం దనృతమాపాదించిన ను దోసము లేదందురుగదా! అశ్వత్థామ అసి విగ్రగాంచలికి విదవ కుంజరమని మెల్లగానని నచ్చెనుము.

ధర్మ—(పోవును)

తెరలో

ధర్మరాజు—అశ్వత్థామ నచ్చెననుటచే నది విశ్వసించి ద్రోణాచార్యుం డస్త్రసన్యాస మొనర్చి బ్రహ్మైక్యముం బొందె!

ధర్మ—హా! గురునిమరణమునకే నేకారకుడనైతినా?

కృష్ణ—రండు! గురుడున్న యెడ కరుగుదము.

సేవ—(ప్రవేశించి) మహారాజా! ధృష్టద్యుమ్నుడు మృతుండైన ఆ చార్యుని శిరస్సునరికెనట

పార్థ—ఛీ ఏమిపని! రండు శిబిరమునకరిగి ధృష్టద్యుమ్నుని మందలిం తము.

[నిష్క్రమింతురు)

సమాప్తము

అనుబంధములు

అనుబంధము 1

శ్రీకృష్ణుడు అఠాణా—ఆది

ఇదు కోపమును బొందదగునా వాయునందన ॥ఇదు॥

ఏనరుడగనా నీబలశౌర్యము లెక్కింపనెంచునకే నదోయనగు

కోపమొందదగునా ఇదితగునా వాయునందన ॥ఇదు॥

అనుబంధము 2

శ్రీకృష్ణుడు   కాఫీ—త్రిశాల్

సెలవిందునాకు పోయివచ్చెదను ॥సెలవిడు॥
రాజరాజు నామాటల నిరాకరించె కర్ణదుశ్శాసను
లమాటలనమ్మె॥ రయమున నే నేగెదనిక ॥సెలవిందు॥
మూర్ఖత్వమ్మున మోహించుచూడక తులకునన్నుబం
ధింపనెంచెగా ॥సెలవిందు॥

అనుబంధము 3

కర్ణుడు   మాల్కౌన్స్—దాద్రా

ఇటులాడనగునా నన్నిటులాడనగునా?
నదిలోనన్నుంచె కుంతియునిమెరింగి పాండవం
దనుల జేరమందువా రాజరాజు కరుణను
సాకెను అతనికాదని నేనెట్లు వత్తును? ॥ఇటు॥

అనుబంధము 4

దుర్యోధనుడు

కలలనమ్మనగునా? ప్రేయసీ! కలలనమ్మనగునా?
కలలుసత్యము భావింపకుమా నీకాంతునకె విజ
యంబుకల్గగా కనుకనంతసము నొందియుండుమా
చింతచాయలము నరగునరమ్మా ॥కలల॥

అనుబంధము 5

అభిమన్యుడు   బ్యాండుట్యూన్

రణంబునకు నేనిదె యరిగెద వేగమె శత్రులగీ గీటడగింతుగా
రయమ్మునన్ మీకుముందమ్మొనగూర్తును ॥రణ॥

సంపూర్ణము